సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 7, నవంబర్ 2024
8 పేజీలు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



4లో






# వెల్ఫేర్ సెంటర్ స్థలం సింగరేణిదా..? ప్రభుత్వానిదా..?

**అక్రమణలకు గురి అవుతున్న పట్టించుకోరా.!**

**వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తుంటే సింగరేణి అధికారులు ఆపడ మేమిటి!**

కొత్తగూడెం సింగరేణి, సూర్య - (మేజర్ న్యూస్ )- జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ నడిబొడ్డున కోట్లాది రూపాయలు విలువ చేసే సింగరేణికి చెందిన వెల్ఫేర్ సెంటర్ ప్రస్తుత రైతు బజారు స్థలం సింగరేణిదా.? ప్రభుత్వానిదా.? అన్న విషయం అర్థం కానీ ప్రశ్నగా మిగిలింది. వివరాల్లోకి వెళితే గతంలో సింగరేణి ఆధ్వర్యంలో వెల్ఫేర్ సెంటర్ పేరుతో చిన్నపిల్లల పాఠశాలను యాజమాన్యం నిర్వహించడం జరిగింది.

కాలక్రమేణా ఆ పాఠశాలకు యాజమాన్యం మంగళం పాడింది.ఇదే స్థలంలో ఆనాటి టీడీపీ ప్రభుత్వం రైతు బజారును ఏర్పాటు చేసి చిన్న, సన్నకార్ రైతులు పండించిన కూరగాయలను వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా చేసింది. అంతవరకు బాగానేవుంది. దానికి వెనుక భాగంలో వున్న కూలీలైన్ ప్రాంతంలో సింగరేణి కార్మికులు నివాసముండేందుకు క్వార్టర్లు ఉండేవి కాలక్రమేణా క్వార్టర్లు శిథిలావస్థకు చేరటంతో సింగరేణి యాజామాన్యం వాటిని పూర్తిగా నేలమట్టం చేశారు .

వివరాలు 2 లో..






## కొత్తగూడెంలో యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఏర్పాటు చేయాలి

- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కోరిన మంత్రి తుమ్మల
- కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి విన్నపం
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఎర్త్ సైన్సేస్ కి సంబంధించి అదనపు డిపార్ట్ మెంట్ల ఏర్పాటుకు వినతి.
- అన్ని వసతులతో అనుకూలంగా కొత్తగూడెం జిల్లా కేంద్రం
- విమానాశ్రయం నేషనల్, గ్రీన్ ఫీల్డ్ హైవే లతో అభివృద్ధి దిశగా కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో ఇప్పటికే ఉన్న కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ను ఆప్ గ్రేడ్ చేస్తూ, యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొత్తగూడెంలో అనేక ఇండస్ట్రీయల్ కంపెనీలు ఉన్నాయని, సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రధాన కార్యాలయం కూడా అక్కడే ఉందని, అంతేకాకుండా టీఎస్ జెన్కో, నవ భారత్ వెంచర్స్, బయ్యారం మైన్స్, మైలారం కాపర్ మైన్స్,ఎన్ఎండిసి లాంటివి ఉన్నాయని తెలియజేసారు.

2వ పేజీలో...

## నేను గర్వపడుతున్నాను...

**ఎందుకంటే..: ఏనుగు వెంకటేశ్వరరావు**



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): నేను గర్వపడుతున్నాను కమ్యూనిస్టు పార్టీ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన ఏమన్నారంటే.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల వేళ ఆ పార్టీ సభ్యునిగా చేరబోతున్నాను. 99 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో విజయాలను సాధించిన ఆ పార్టీలో సభ్యునిగా ఉనందుకు గర్వపడుతున్నాను. 60 ఏళ్ల నా జీవితంలో 38వ సారి పార్టీ సభ్యునిగా ఈరోజు (నవంబరు ఏడువ తేదీన) చేరబోతున్నాను. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) లో నేను 1987లో సభ్యునిగా చేరాను.

2లో



## వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ

**స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటి, మూడు జర్నలిస్టు సంఘాల ఉమ్మడి సమావేశం తీర్మాణం**

2లో

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కే పక్రియను మరింత వేగవంతం చేయాలని బుధవారం ఖమ్మం నగరంలో జెడ్పి అతిధిగ్రహంలోజరిగిన స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటీ ,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త సమావేశం నిర్ణయించింది.

# వెల్ఫేర్ సెంటర్ స్థలం సింగరేణిదా..? ప్రభుత్వానిదా..?





మొదటి పేజీ తరువాయి

ఆ స్థలంపై 2014 లో ఎమ్మెల్యే గ గెలిచిన జలగంవెంకట్రావు మరింతగా విస్తరంప చేసేందుకు పక్కా భవనాలు నిర్మించడం జరిగింది.

**ఆక్రమణ దారులకు వరంగా మారిన 373 జీవో**

ప్రభ్యత్వ స్థలమేకదా ఆక్రమించుకుంటే పోలా అనుకుంటూ ఆక్రమణదారులకు కాళీగా ఉన్న ఈ స్థలంపై కన్నుపడింది . ఆనాడు అధికారంలోఉన్న నాయకుల సహకారంతో కోట్లాది రూపాయల విలువచేసే ఈ స్థలాన్ని ఆక్రమించుకొని మున్సిపాలిటీ నుండి ఇంటి నెంబర్లను తెచ్చుకున్నారు. ఇంటి నెంబర్ ఆధారంగా రెవెన్యూ అధికారుల సహకారంతో రెగ్యులరైజేషన్ పట్టాను పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారని విమర్శలున్నాయి . అనంతరం ఈ అక్రమణలపై ఆరోపణలు వెల్లువేత్తడంతో అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిలిపేశారు . సింగరేణి బొగ్గు గనుల నిర్వహణ కోసం తీసుకున్నభూములకు లీజు అయిపోవడంతో ఆ భూములను యాజమానం ప్రభుత్వానికి అప్పగించింది. ఆ తర్వాత స్థలాల్లో ఇల్లు నిర్మించుకుని నివాసముండే వారికి పట్టాలిచ్చేనందుకు 2005లో అప్పటి దివంగత సీఎం వై ఎస్ రాజశేఖరెడ్డి సదరు జీవో ను జారీ చేయటం జరిగింది. అనేకమంది ఇండ్ల యజమానులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. కోట్ల రూపాయల విలువచేసే వెల్ఫేర్ సెంటర్ గా పిలవబడిన రైతుబజార్ స్థలం పర్యవేక్షణ కరువువాడటంతో ఈ స్థలాన్ని అక్రణనకు గురైందని ఆరోపణలున్నాయి. దీనిపై ప్రభుత్వం కాని సింగరేణి యాజమాన్యం కాని విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు

**వాటర్ ప్లాంట్ ఏర్పాటును సింగరేణి సెక్యూరిటీ ఆపడమేమిటో..! .**

జిల్లా మినరల్ ఫండ్ నిధులతో అదేప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంటును సింగరేణి యాజమాన్యం అడ్డుకోవడమే కాకుండా అక్కడ సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటుచేసి పనులను నిలిపివేయడంపై పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అసలు ఈ స్థలం సింగరేణిదా లేక ప్రభుత్వానిధో అర్థం కావడంలేదని పలువురు మేధావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**మున్సిపాల్టీలో ఇంటి నెంబర్ ఎలా వచ్చింది ..?**

సింగరేణి స్థలంగా గుర్తిస్తున్న రైతుబజార్ స్థలంలో మున్సిపల్ అధికారులకు మ్యామ్యాలు చెల్లించి 5-9-13/1 అనే ఇంటి నెంబరును తెచ్చుకున్నారు. ఈ స్థలం సింగరేణీదైతే మున్సిపాలిటీలో ఇంటి నెంబర్ ఎలా వచ్చిందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి . ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి నిజ నిజాలను వెలుగులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# వేగంగా జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల పక్రియ

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్ట్ హౌసింగ్ సోసైటీ చైర్మన్ కనకం సైదులు అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టియుడబ్ల్యుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టిడబ్ల్యుజెఎఫ్ అధ్యక్షులు పల్లా కోండల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోసైటీ ద్వారా వీలైనంత తొందరగా అర్హులైన జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం గురించి,ప్రభుత్వం కేటాయించిన స్థలాన్నికి నగదు జమ అంశంపై చర్చించారు. వీలైనంత త్వరగా అర్హులైన వారికి సభ్యత్వాలను చెల్లించాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది సొసైటి పాలకవర్గం,మూడు జర్నలిస్టు సంఘాలు ఉమ్మడి గా ,ఐక్యంగా కలిసి పనిచేసి జర్నలిస్టుల అకాంక్షను వీలైనంత తొందరగా నేరవేర్చేందుకు క్రీయాశీలంగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు డైరెక్టర్లు మాట్లాడూ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందడమే లక్ష్యంగా మూడు యూనియన్లు సోసైటీకి వెన్నుదన్నుగా నిలబడటం అభినందనీయమని పేర్కోన్నారు ,మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు సొసైటి వెనక నిలబడటం సొసైటికి కొండంత బలాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సోసైటి డైరెక్టర్లతో పాటు టియుడబ్ల్యుజె (ఐజెయు) ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవి, సొసైటి సభ్యులు పాల్గొన్నారు .

# నేను గర్వపడుతున్నాను...

మొదటి పేజీ తరువాయి




మారిన రాజకీయ పరిస్థితులు, చుట్టు ఉన్న సమాజంలో కొందరు స్నేహితులు ఇక కమ్యూనిస్టు పార్టీ పని అయిపోయింది ఇంకా ఎందుకు ఆ పార్టీలో అని హితబోధ పేరుతో భావాజాలాన్ని మరిపించాలని ప్రయతించిన నేను ఎన్నడు నా ఆలోచనను మార్చుకోలేదు. ప్రజల కోసం పనిచేసేది కమ్యూనిస్టు పార్టీయేనన భావన నాలో నరనరాన నిండి జీర్ణించుకున్నది. బహుశా సాయుధ పోరాట కాలంలో మూడున్నర ఏళ్లు జైలు జీవితం గడిపినా మా నాన్న భాస్కర్ రావు స్ఫూర్తి కావచ్చు లేదంటే మా బాబాయ్ దను కావచ్చు మొత్తానికి నన్ను కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా సుదీర్ఘ కాలం కొనసాగేందుకు కారణమైంది. అక్టోబరు విప్లవ వార్షికోత్సవ వేళ నవంబరు ఏడున నేను భారత కమ్యూనిస్టు పార్టీలో 38వ సారి సభ్యునిగా నా సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంటున్నాను. మిత్రులారా కమ్యూనిస్టు పార్టీకి సభ్యత్వమే మనకు గీటురాయి.

**సభ్యులుగా చేరుదాం ! ఈ కమ్యూనిస్టు పార్టీని మరింత మరింత బలోపేతం చేద్దాం.!!**

అవకాశ వాద అధికార కాంక్ష కలిగిన పార్టీల మనుగడ సుదీర్ఘ కాలం సాగదను వాస్తవాని గ్రహిద్దాం. ఎప్పటికైనా విజయం మనదేశ భావనతో ముందుకు సాగుదాం. మన తరువాతి తరాలకు ఎర్ర జెండాను అందిద్దాం. ఆగది ప్రయాణం అరుణ అరుణ ప్రస్థానం. ఇబ్బందులు ఎదురైనా ఊపిరి ఉన్నంత కాలం ఈ జెండాను మోస్తూనే ఉంటాను. రెడ్ సెల్యూట్ అంటూ ముగించారు.

# కొత్తగూడెం లో యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి



ఇప్పటికే అక్కడ ఉన్నటువంటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఇంతకుముందు స్కూల్ ఆఫ్ మైన్స్) ని అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా చేయాలని ముఖ్యమంత్రి నీ కోరినట్లు తెలిపారు. కొత్తగూడెం ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జిల్లా కేంద్రంగా ఉందని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నేషనల్ హైవే లతో రవాణా వ్యవస్థకు అనువైన ప్రాంతంగా ఉందన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విమానాశ్రయం ఏర్పాటుకు అడుగులు పడుతున్నాయని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల విద్యార్థులందరికీ కొత్తగూడెంయూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల చెప్పారు. అన్ని వనరులు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్ గా అప్ గ్రేడ్ చేస్తే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయన్నారు. అదేవిధంగా అప్ గ్రేడ్ చేసిన యూనివర్సిటీలో యూ.జి, మాస్టర్స్, పి.హెచ్.డి ప్రోగ్రాంలలో భూగర్భశాస్త్రం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్, జియో ఫిజిక్స్, జియో కెమిస్ట్రీ లాంటి ప్రోగ్రాంలు అదనంగా చేర్చి, భూగర్భశాస్త్ర, ఖనిజశాస్త్రం, ఎన్విరాన్ మెంటల్ సైన్స్, జియోకెమిస్ట్రీ, జియో ఫిజిక్స్ లలో ప్రత్యేక విద్య, శిక్షణని అందించాలని కోరారు. ఈ విధంగా చేసినట్లయితే ఈ విషయాలలో భారతదేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీ అవుతుందని మంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ ద్వారా విద్యార్థులకు ఎర్త్ సైన్స్ లో మంచి విద్యను అందించడంతో పాటు, ఆర్థికాభివృద్ధికి, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడంలో, ఇండస్ట్రీ, విద్య రెండిటిని సమన్వయం చేసుకుంటూ విద్యను అభ్యసించడానికి అవకాశం ఏర్పడుతుందని మంత్రి అన్నారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తు, మంత్రి తుమ్మల కోరిన విధంగాత్వరలోనే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ని యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ గా మారుస్తూ, దానికి సంబంధించిన అదనపు డిపార్ట్ మెంట్లను కూడా చేర్చడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేసిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)-** స్థానిక స్టేషన్ బస్తి నివాసి అయిన అబ్దుల్ రహీం పేదరికంతో గత కొన్ని రోజులుగా అనారోగ్యం పాలై ఆర్థిక సహాయం కోసం ప్రభుత్వాన్ని అర్జించగా బుధవారం ఎమ్మెల్యే పురం కనకయ్య చేతుల మీదుగా ఆయనకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పులిగండ్ల మాధవరావు,బోళ్ల సూర్యం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడు వీర మోహన్‌కు స్వర్ణ నంది అవార్డు



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -**పాల్వంచ పట్టణానికి చెందిన దాసరి వీర మోహన్ కు హైదరాబాదులోని త్యాగరాయగాన సభలో స్వర్ణ నంది అవార్డును అందజేయడం జరిగింది. గత నెల 24, 25, 26 తేదీలలో జెన్కో ఆధ్వర్యంలో జూరాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల పోటీల్లో వీర మోహన్ కు ఏకపాత్ర వినయాలు, మేరా భారత్ మహాన్ నాటిక ప్రదర్శనలు అవార్డు రావడం జరిగింది. వీర మోహన్ చిన్ననాటి నుండి ఆటపాటలతో పాటు నాటికలు ఏకపాత్ర లు చేస్తూ ఉండేవారు. పాల్వంచలోని కేటీపీఎస్ 5 6 దశల్లో ఉద్యోగిగా పనిచేస్తున్న వీరమోహన్ ఇకముందు కూడా తాను ప్రజల కోసం నాటికలు రాస్తానని ,కళా ప్రదర్శనలు ఇస్తానని విలేకరుల సమావేశంలో తెలిపారు.



సూర్య
www.suryaa.com
గురువారం 7, నవంబర్ 2024

## నాటు కోళ్ల పెంపకాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని రాఘవపురం గ్రామంలో రైతు ఆకుల కృష్ణయ్య ఒకటిన్నర ఎకరాల్లో మామిడి తోట తో పాటు చేపడుతున్న నాటు కోళ్ల పెంపకాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాటు కోళ్ల పెంపకానికి రైతు నిర్మించిన షెడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది, కోళ్ల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, వాటి ద్వారా వచ్చే ఆదాయం తదితర వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం ఒక పంటపై ఆధారపడకుండా మామిడి తోటలో అంతర పంటగా జామ, బొప్పాయి, నాటు కోళ్ల పెంపకం చేపట్టిన రైతు ఆకుల కృష్ణయ్యను అభినందించారు. దీనితోపాటు తేనెటీగల పెంపకం, నీటి కుంట ద్వారా చేపల పెంపకంచేపట్టాలని సూచించారు. మహిళా సమాఖ్య సంఘాలు వీరిని ఆదర్శంగా తీసుకొని నాటు కోళ్ల పెంపకం, బాతుల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం చేపట్టాలన్నారు. అనంతరం ఆకుల రామకృష్ణ అనే రైతు నాలుగు ఎకరాల పత్తి చేను లో అంతర పంటగా వేసిన మునగ మరియు ఆకుకూరలు ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ రైతులకు మునగ సాగువలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చని రైతులకు తెలిపారు. కేవలం ఒకే పంట పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేపట్టవచ్చున్నారు. మహిళా సమైక్యల ద్వారా రైతు కు అనుకూల ధర చెల్లించి మునగాకు సేకరించి మునగాకు పౌడర్ అమ్మడం ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు. రాఘవపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ బాటిల్ల తో తయారుచేసిన ఆకృతులను చూసి పంచాయతీ సిబ్బందిని అభినందించారు. అనంతరం సుజాతనగర్ గ్రామంలో మల్లెల వెంకట రామ ప్రసాద్ అనే రైతు నాలుగు ఎకరాల్లో సాగు చేస్తున్న నిమ్మ, ఆపిల్, అవకాడో, బాదం, జామ, ద్రాక్ష, కొబ్బరి, తదితర మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతు మల్లెల వెంకట రామ ప్రసాద్ చేసే సాగు శిక్షణ కేంద్రంల ఉందని అభినందించారు. దీనితోపాటు ఔషధ మొక్కల పెంపకం, తేనెటీగల పెంపకం చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన, మహిళా సమాఖ్య సభ్యులు, పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 1.87 కోట్ల విలువ గంజాయి దహనం



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ పరిధిలో రూ. 1.87 కోట్ల విలువ చేసే 750 కిలోల గంజాయిని బుధవారం దాహనం చేశారు. భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 34 కేసుల్లో పట్టుబడిన గంజాయిని ఏడబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటెడ్ తల్లేడ మండలం గోపాల్‌పేట్ గ్రామంలో ప్రభుత్వ అనుమతి పొందిన దహన కేంద్రాంలో గంజాయిని దగ్ధం చేయించారు. గంజాయి దహనానికి ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలిచ్చారు. గంజాయిని దహనం చేసే సమయంలో ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టేంట్ కమిషనర్ గణేష్, భద్రాది కొత్తగూడెం ఎక్సైజ్ సూపరిండెంట్ జనాయ్య, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీషా ఉన్నారు. గంజాయిని దగ్ధం చేయించిన సిబ్బందిని ఖమ్మం జిల్లా ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కు మండల ప్రజలందరూ సహకరించాలని తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ కోరారు. మండలంలో బుధవారం నుండి ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేను ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి, ఎంపీఓ షేక్ షాబ్నా తో కలిసి తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేను మండలంలో విజయవంతంగా పూర్తి చేస్తామని, మండల ప్రజల సహకరించాలని సూచించారు. సర్వే అధికారులు ఇంటింటికి వచ్చి ఇంటి నమూనా స్టిక్కర్లు అతికిస్తున్నారని అనంతరం వారు ఇంటింటికి వచ్చినప్పుడు స్టిక్కర్లను పరిశీలించి వివరాలను సేకరిస్తారన్నారు. ప్రతి కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ ఐడి పట్టా పాస్ పుస్తకం దగ్గర ఉంచుకోవాలని, ఇంటి వద్ద లేకుండా దూర ప్రాంతాల్లో ఉన్నవారికి తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ మహమ్మారికి విద్యార్థులు దూరంగా ఉండాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** డ్రగ్స్ మహమ్మారికి విద్యుర్థులు దూరంగా ఉండాలి, మతుకు బానిసై జీవితాలను అంధకారం చేసుకోవద్దని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గంజాయి, కొకైన్, నల్లమందు, మద్యం వంటి మత్తు పదార్ధాలు విచ్చలవిడిగా ప్రవేశిస్తున్న ప్రస్తుత పరిస్థితిలో వాటిని నియంత్రించే బాధ్యత కేవలం పోలీసులదో, ప్రభుత్వానిదో కాదని ప్రతి పౌరిడిపై ముఖ్యన్గా విద్యార్థులు, యువకులకులపై బాధ్యత ఉంటుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, అసాంఘిక శక్తులకు ఆకర్శితులైతే భవిష్యత్తు ఉండదని, తల్లి దండ్రులకు మనోవేదన మిగిలిసిన వారవుతారన్నారు. డ్రగ్సుకు బానిసై చాల మంది యువకులు, విద్యార్థులు తమ భవిష్యత్తులు కోల్పోయారని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బస్సు డిపోకు ప్రయాణికులకు తగ్గ బస్సులను కేటాయించాలి







**పి ఓ డబ్ల్యు మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ డిమాండ్.**

**ఇల్లందు డిపోలో డీజిల్ బంక్ ను ఏర్పాటు చేయాలి.**

**బస్ డిపోకు మెకానిక్ ను కేటాయించాలి.**

**కొత్త బస్సులను ఏర్పాటు చేయాలి.**

**ధర్నాలో టియుసిఐ నేతల డిమాండ్.**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు బస్ డిపోలో డొక్కు బస్సులను రద్దుచేసి ప్రయాణికులకు తగ్గట్టుగా కొత్త బస్సులు నడిపించాలని కోరుతూ బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర నాయకురాలు, చంద్ర అరుణ, పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి బోస్, పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు బస్ డిపోకు ప్రయాణికులకు సరిపడా బస్సులు లేక వచ్చిన అరకొర బస్సులతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. డొక్కు బస్సులను రద్దుచేసి కొత్త బస్సులను ఇల్లందు డిపోకు కేటాయించాలన్నారు. ఇల్లందు నియోజకవర్గంలోని, రొంపేడ్, మిట్టపల్లి, ధర్మార తండా, మసివాకు, మాణిక్యరం, చెట్టుపల్లి, మామిడిగూడెంకు, బస్సు కేటాయించాలన్నారు. టేకులపల్లి మండలంలోని బోడు, పాతర్లగడ్డ గ్రామానికి, బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఇల్లందు మండలంలోని రాఘబోయినగూడెం మోడ్లగూడెం చీమలపాడు వరకు బస్సు లేక ప్రజలు నాన ఇబ్బంది పడుతున్నారనీ తెలిపారు. ఇల్లందు నుండి గుండాల మీదుగా పసర, ఇల్లందు నుండి నర్సంపేట వరంగల్ వరకు,మహిళలకు, ఇల్లందు నుండి హైదరాబాదుకు ఎక్స్ప్రెస్ బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఇల్లందు బస్సు డిపో ని అభివృద్ధి చేయాలని, డీజిల్ బంకు ఏర్పాటు చేస్తూ బస్సు మెకానిక్ నీ కేటాయించాలని వారు కోరారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, పి ఓ డబ్ల్యు మహిళా సంఘం కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, ఎదలపల్లి సావిత్రి, ఇల్లందు పట్టణ నాయకులు, శేషయ్య, ఎస్డి రంజాన్, వేముల గురునాథం, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, బోళ్ల సీతారాములు,వెంకన్న పాండు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్‌ని కలసిన విలేఖరి నిట్ట సుదర్శన్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల దుండగుల దాడిలో తీవ్ర గాయాలకు గురై పది రోజులపాటు ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందిన విలేఖరి నిట్ట సుదర్శన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను కలిశారు. ఈ సందర్భంగా సుదర్శన్ తో పాటు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆఫ్ ఇండియా నేతలు కూడా ఉన్నారు. సుదర్శన్ కేసును పోలీసులు నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కి నేతలు వివరించగా అలాంటివి ఏమి జరగకుండా చూస్తానని సుదర్శన్ కు బండి సంజయ్ భరోసా ఇచ్చారు. అయితే సుదర్శన్ బండి సంజయ్ కి తన గోడు ఇలా వినిపించాడు. తనపై హత్యాయత్నానికి పురిగొల్పిన నిందితులు పరారీలో ఉన్నట్లు పేర్కొంటూ పోలీసులు కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని వెల్లడించగా ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడిన కేంద్రహోంశాఖ మంత్రి బండి సంజయ్ విచారణలో లోటుపాట్లపై దృష్టిసారించాలని బండి సంజయ్ అధికారులకు చెప్పారు. అదేవిధంగా సుదర్శన్ పై దాడి జరిపిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించరాదని, చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సర్వేను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్యునరేటర్ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. అనంతరం సర్వే చేసిన ఇంటికి స్టికర్ ను అంటించారు. అనంతరం సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై ఎమ్యునరేటర్ కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందన్నారు. జిల్లాలో మొత్తం 2761 ఏమ్యూనరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, అన్ని బ్లాక్ లకు అమ్యూనరైటర్లను నియమించామన్నారు. ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని దాని ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక,ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి ఆదాయ వివరాలు, ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు.ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు,సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**



కొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్







పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేశారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమస్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలజీ, ఫిజియోతెరపి, గుండె సంబంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని మాట్లాడారు. పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. అందుకే జిల్లాలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సబ్ డివిజన్ల వారీగా పోలీసు అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులనీ జిల్లా ఎస్పీ అభినందించారు.అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పట్టణంలోని ప్రముఖ వైద్యులు నాగరాజు, కృష్ణ ప్రసాద్, రంగారావు, రాజశేఖర్, ప్రవీణ్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఇంద్రసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు, లాల్ బాబు, ఇతర పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ వేణుగోపాల్






దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని నాచారం గండుగులపల్లిలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ బుధవారం సందర్శించారు. అనంతరం గుర్వాయి గూడెం గ్రామంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ ఇంటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలోనే సర్వేపై ప్రజలకు అవగాహన కలిగించి పట్టిష్టంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ నరేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**పరిశీలించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి**





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) బుధవారం నుండి ప్రారంభమయింది. ఈ సర్వేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 6,7,8 తేదీల్లో హౌస్ లిస్టింగ్ 9 నుంచి ప్రారంభం కానున్న కుటుంబ సర్వే ఒక్కో ఎన్యుమరేటర్కు 150 ఇండ్ల కేటాయింపు జరిగాయి.ప్రతిరోజూ పది ఇండ్ల సర్వే పూర్తికి కసరత్తు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో 56 ప్రశ్నలు.. 75 అంశాలు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వం ఒక కుటుంబ యజమాని నుంచి 75 అంశాలకు సంబంధించి వివరాలు సేకరించేందుకు ఫార్మాట్ను తయారు చేసిందని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సర్వేలో భాగంగా ఈరోజు పదో వార్డులో పరిశీలించారు. సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి , ఆర్ ఐ శ్రీనివాస్ , మున్సిపల్ అధికారులు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న జరిగే అమరవీరుల సభను జయప్రదంచేయండి- యాకుబ్ షావలి







ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఈనెల 8తేదీన ఇల్లందులోని చంద్ర కృష్ణమూర్తి (ఎల్లన్న) భవనం లో ఉదయం 11 గంటలకు సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించనున్న అమరవీరుల సభను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియు సిఐ) జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్, శానిటేషన్, వాటర్ సప్లై, మస్టర్ అడ్డాలవద్ద, జరిగిన సమావేశంలో, టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా కార్యదర్శులు, షేక్ యాకుబ్ షావలి, మల్లెల వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో పీడిత ప్రజల విముక్తి కోసం తమ నిండు ప్రాణాలను తృణపాయంగా అర్పించిన అమరవీరుల ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని వారు కోరారు. సమాజంలోని పౌరులు అన్యాయానికి గురికాకుండా రాజ్య హింసకు గురి కాకుండా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధన కోసం నిర్వహించే సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో, టియుసిఐ యూనియన్ ఇల్లందు ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం, ఉపాధ్యక్షులు, కునారీ వీరన్న, బొయపోతుల, ఉమా,సంధ్యా, ఎల్లబాయి, బోయపోతుల వెంకన్న, దుర్గంమహేష్, కేశబోయిన సదా, నందు, బాలాజీ, వెంకటేష్, పప్పు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడను సన్మానించిన స్థానిక నాయకులు



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో వేముల వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం బుధవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతిథులు పదవీ విరమణ పొందు తున్న వెంకటేశ్వర దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రా వసంత రావు, కాసాని నాగప్రసాద్, మడకం రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం 07 నవంబర్ 2024

# సింగరేణిలో "సీతా మార్ట్‌ను"ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి నవంబర్6)మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ పోయే మార్గంలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం చేసి ఉన్నారు.డాక్టర్ సామినేని రాఘవులు కాంప్లెక్స్లో నూతన వ్యాపార సముదాయం"సీతమార్ట్"వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వ్యాపారం సేవా దృక్పథంతో నాణ్యమైన వస్తువుల మన్నికతో వినియోగదారుల అభిమానం చేరగొనాలని, లాభాలు మాత్రమే కాకుండా నాణ్యమైన వస్తు సేవలతో వినియో గదారులకు ఎల్లప్పుడు సేవలో అందించాలని ఆకాంక్షించారు,ఈ కార్య్ర కమంలో కాంప్లెక్స్అధినేత డాక్టర్ సామినేని రాఘవులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ జెడ్పిటిసి సభ్యులు బానోత్ దేవులనాయక్,పార్టీ జిల్లా నాయకులు బానోత్ రామ్మూ ర్తి నాయక్,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,గుగులోత్ భీముడునాయక్,సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య,బానోత్ హిరాలాల్,దేగల ఉపేందర్,ఎస్సీ సెల్ జిల్లా నాయకులు మేదరి వీరప్రతాప్( టోనీ)ఎస్టీ సెల్ వాంకుడోత్ గోపాల్,మాజీ ఎంపీటీసీ సభ్యులు బానోత్ రామచందర్,మాజీ సర్పంచ్ ధరావత్ భద్రు నాయక్,కారేపల్లి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాం దాస్ బోడ సె్రటామ్, బోడరవి, అజ్మీర యిర్య,షబ్బీర్ జానీ, గౌస్, బాబు తాజుద్దీన్ అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక మందిరంలో నేల పడి పూజ



**వైరాసూర్యమేజర్ న్యూస్ నవంబర్ (06):-**

వైరా పట్టణంలోని గణేష్ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక మందిరంలో కార్తీక బుధవారం పురస్కరించుకుని వినాయక స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వ హించారు అనంతరం అయ్యప్ప స్వాములుచే నేల పడిపూజను నిర్వ హించారు అనంతరం భజన కార్యక్రమం నిర్వహించారు అర్చకులు రాము నేల పడిపూజను నిర్వహించి అయ్యప్ప స్వాములకు పూలదం డల తో ఆశీర్వదించారు ఈ కార్యక్రవ ంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మ న్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ మాదినేని లక్ష్మణరావు కోశాధికారి రంగా సత్యనారాయణ స్వామి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ క్రీడా జట్టు ఎంపికైన వైరా బీసీ వెల్ఫేర్ విద్యార్థులు




**వైరా.సూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎంపికైన వైరా గురుకల విద్యార్థులు ఎస్ ఎఫ్ జి క్రీడ జట్టులో అండర్- 14 రగ్బీ ఆటకు ఎంపికైన బి.జగన్ ఏ.మనోజ్ అండర్- 17 రగ్బీ ఆటకు ఎంపికైన వి. ప్రశాంత్, సిహెచ్. షణ్ముఖ జగదీష్ పలువురు విద్యార్థులు ఎంపికైయ్యారు ఈ కార్యక్రమంలో వైరా బీసీ గురుకుల ప్రిన్సిపాల్ జహీదా, ఏటీపీ పద్మజ, డిప్యూటీ వార్డెన్ నరసింహ రాజు, జ్ఞానం వ్యాయామ ఉపాధ్యాయుడు టి. భాస్కర్, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు భవిష్యత్తులో ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

# సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు

**- డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ఐ కే పీ ద్వారా సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా మట్ట దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్న రకం వరి ధాన్యం క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు రైతులు కు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరి ష్కార నిమిత్తం తెలంగాణ ఆల్ పెన్షన ర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసి యేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వైరా డివిజన్ సభ్యులు వైరా ఖజానాధికారి ప్రసన్న కుమార్ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన జిల్లా కార్యదర్శి నెల్లూరు వీరబాబు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న 3 డిఏలు ఇస్తామని 6 నెలల లోపు పిఆర్సీ అమలు చేస్తామని, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను విడుదల చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 నెలలు గడిచినను ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా కంటి తుడుపు చర్యగా కేవలం ఒక్క డియేనీ మాత్రమే విడుదల చేయడానికి నిరసిస్తూ వినతి పత్రం అందజేయడం జరిగుతోందని భవిష్యత్తులో అయినా పెన్షనర్లకి ఇచ్చిన హామీలను వెంట నే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలియ జేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏడు నూతల రవికుమార్ కె వెంకటేశ్వరరావు ఎన్ ఎస్ వి ప్రసాద పాల్గొన్నారు.

# అయ్యప్ప చల్లగా చూడయ్య

**- మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ,చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 6 :** మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు బుదవారం నుండి అయ్యప్ప భక్తిలో నిమగ్నులయ్యారు అందులో భాగంగా ఖమ్మంలో గల అయ్యప్ప స్వామి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ పాకతెల్లం నారాయణ నంద్రీ స్వామి చేతుల మీదుగా అయ్యప్ప మాలధారణ వేయడం జరిగింది అయ్యప్ప స్వామి 41 రోజుల దీక్షలో భాగంగా ఎటువంటి అంతరాయాలు తలెత్తకుండా దిగ్విజయంగా దీక్ష ను కొనసాగిస్తూ శబరిమలై యాత్ర కూడా విజయవంతం కావాలని అందులో భాగంగా అయ్యప్ప దీవెనలు నా పైన నా కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరి పైన నాతో పాటుగా అయ్యప్ప మాలధారణ వేసుకున్న ప్రతి ఒక్కరికి అయ్యప్ప మెండైన దీవెనలు ఉండాలని ఆయన అయ్యప్ప ను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పాలెపు రామారావు స్వామి, శ్రీ శ్రీ శ్రీ పాకతెల్లం నారాయణ నంద్రి తోటి అయ్యప్ప లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్6) మండల పరిధిలోని చీమలపాడు గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది భాగం మాధవరావు తల్లి భాగం భ్రమరాంబ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసారు.బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,సొసైటీ వైస్ చైర్మన్ ధారావత్ మంగీలాల్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి, ఏఐబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు భూక్య రాంకిషోర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# వల్లాపురంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**వైరాసూర్యమేజర్ న్యూస్ నవంబర్ (06):-**





మండల పరిధిలోని వల్లాపురం గోపాలమిత్ర కేంద్ర పరిధిలో గల పశు సంవర్ధక శాఖ మరియు గ్రామీణ అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత పశు గర్భ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్య నిర్వాహణాధికారి పశు గ్రామీణ అభివృద్ధి సంస్థ వైరా డాక్టర్ కిషోర్ రైతులకు లింగ నిర్ధారణ కృతిమ గర్భ త్పత్తి కలుగు ప్రయోజనములు తెలియజేశారు, మండల పశు వైద్యాధికారి ఎం రాకేష్ గేదె ఈనిన రెండు నెలల్లో కట్టించిన కలిగే లాభాలను వివరించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు, సాధారణ వ్యాధులకు, నట్టల నివారణకు 36 దూడలకు మరియు 455 గాలికుంటు వ్యాధులకు టీకా చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ టి లక్ష్మణాచారి గోపాలమిత్ర షేక్ ఖాసిం సాహెబ్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# కొణిజర్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. బుధవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. శాంతి భద్రతలు, నేరాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని అన్నారు. ఈ సందర్భం సీసీటీవీ కెమెరాల పనితీరు, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్‌ల ప్రతిస్పందన సమయం, డిసి షీట్, సస్పెక్ట్ షీట్‌లు, ఆస్తి నేరాలలో అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు మరియు డేటా ఎన్ బి డబ్ల్యు అమలు సిసిసి పెండింగ్ అంశాలను పరిశీలించారు. 5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్లలో స్టేషనరీ విభాగం పరిశుభ్రంగా వుంచాలని అదేవిధంగా అవసరమైన రికార్డులు, వస్తువుల క్రమపద్ధతిలో పెట్టడం, పరిసరాలలో సురక్షితమైన ,ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకొవాలన్నారు. స్టేషన్ స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం ద్వారా కలిగే ఉపయోగాలను స్థానికులు వివరించి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు పెట్టుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.

# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర సర్వే....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,–స్థానిక 53వ డివిజన్ ద్వారకానగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని 53వ డివిజన్ ద్వారకానగర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వే కోసం జిల్లాలో 2011 జనాభా ప్రకారం ముందస్తుగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ చొప్పున మొత్తం 3300 పైగా ఎన్యుమరేషన్ బ్లాకులు కేటాయించుకున్నామని, మొదటి రెండు రోజులు హౌస్ లిస్టింగ్ చేసి ఇండ్ల జాబితా ఫైనల్ చేస్తామని, అవసరమైతే అదనపు ఎన్యుమరేషన్ బ్లాక్ క్రియేట్ చేయడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల రూపకల్పన కోసం అంకెలు చాలా అవసరమని, ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు. కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలలను నడిపి మధ్యాహ్న భోజన అనంతరం సర్వేలో పాల్గొంటారని తెలిపారు. మొదటి దశలో వివరాల సేకరణ మాత్రమే ఉంటుందని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వాలంటరి ప్రక్రియ మాత్రమేనని, ప్రజలను బలవంతం చేసి సమాచారం సేకరించడం ఉండదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కార్మిక శాఖ సహాయ కమీషనర్ కృష్ణవేణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి.....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, –అర్హులైన ప్రతి వరద బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు**

**–ఖమ్మం రూరల్ మండలం పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి –కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో గత వరద వల్ల నష్టపోయిన బాధితులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్**









ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని, దీని వల్ల పథకాలు రద్దు అవుతాయని ఎటువంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పరిశీలన, పెద్దతండలో వరద వల్ల నష్ట పోయిన బాధితులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెద్ద తండలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించారు. నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబ వివరాలు సేకరించాలని ఆయన తెలిపారు. సర్వే కు సంబంధించి పక్కాగా షెడ్యూల్ రూపకల్పన చేయాలని, ఏ రోజు ఎక్కడ సర్వే చేపట్టేది ముం దుగా సమాచారం ఇవ్వాలని, కావాల్సిన వివరాలు సిద్ధం చేసుకునేలా చూడాలని కలెక్టర్ అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి పథకాలు రద్దు చేయడం జరగదని, ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. అనంతరం వరద నష్టపోయిన బాధితులు జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు నష్టపరిహారం అందలేదని, పూర్తిగా నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో దాదాపు 25 వేల కుటుంబాలకు వరదల వల్ల నష్టపోయిన కారణంగా పరిహారం అందించామని, పెద్దతండాలో సైతం 838 కుటుంబాలకు పరిహారం అందిందని తెలిపారు. పరిహారం అందని కుటుంబాలు దరఖాస్తు సమర్పిస్తే, తిరిగి అధికారులచే విచారించి అర్హులకు తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ ఒక్కరు పరిహారం విషయంలో ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని కలెక్టర్ అన్నారు. జ్యోతి అనే మహిళ తన పశువులు, మేకలు వరదల వల్ల కొట్టుకొనిపోయాయని, వాటికి పరిహారం అందలేదని తెలియజేయగా, విచారించి పరిహారం అందేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం రూరల్ ఎంపిడిఓ కుమార్, ఎన్యుమరేటర్ సాలెహా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి....

**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,–3 ఫేజ్, విద్యుత్ ఏర్పాట్ల పనుల కోసం హెడ్ మాస్టర్ కు 50 వేల రూపాయల చెక్కు అందజేత**

**–ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**









ఖమ్మం (సూర్య బ్యూరో):

జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు .బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు గణితం బోధిస్తున్న తీరును పరిశీలించి బోర్డుపై గణిత పాఠాన్ని పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు.

అనం తరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతు లు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొద˘లగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. గమ్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటినుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతిరోజు కొంత నిర్దిష్ట సమయ˘ాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగు దల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్ మరమ్మత్తు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మొదలగు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి అవసరమైన ఎలక్ట్రికల్ పనులు, 2 ఫేజ్ ను 3 ఫేజ్ విదు ్యత్ సరఫరా కన్వర్షన్ పనులు వెంటనే చేపట్టేందుకు కలెక్టర్ 50 వేల రూపా యలు చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చెల్లించించాల్సిన బకాయిల వివరాలు సమర్పించాలన్నారు. పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయల

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :-**



ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, సొసైటీ చైర్మన్ తూపాకుల యలగోండ స్వామి, పసుపులేటి దేవేందర్, పుల్లారెడ్డి, వనం బాబు తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు....






**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -పాల ఉత్పత్తిని పెంచేలా, డిసెంబర్ నాటికి 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు**
**-మధిర నియోజకవర్గ అన్ని మండల కేంద్రాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటు**
**-మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు**
**-మహిళా శక్తి యూనిట్లు లాభసాటిగా నడిచేలా అవసరమైన సహకారం అందజేయాలి**
**-ఇందిరా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాలు, క్రొత్త యూనిట్లు ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న ఇందిరా మహిళా డెయిరీలో మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణ, పాల సేకరణ కేంద్రాల ఏర్పాటు, క్రొత్త యూనిట్ ల ఏర్పాటు, మహిళా సంఘాల గ్రేడింగ్ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా డెయిరీలో కల్పించాల్సిన మౌళిక సదుపాయాలపై దృష్టి సారించాలని అన్నారు. మండలంలో ఏ గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ముందుగా నిర్ధారించాలని, పాల ఉత్పత్తి అధికంగా ఉంటూ, అందుబాటులో ప్రభుత్వ భూమి ఉన్న గ్రామాలలో ముందుగా పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాల సేకరణ కేంద్రాలకు అవసరమైన కియాస్కులు ఏపిఎం ల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ అవసరమైన మిల్క్ గ్రేడర్, సెగ్రిగేటర్, క్యాన్ లు, రిఫ్రాక్టోమీటర్ మొదలగు పరికరాలను ఏపిఎం సేకరించి పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పాల సేకరణ కేంద్రాల నుంచి మండల కేంద్రంలోని బి.ఎం.సి. పాయింట్ వద్దకు పాలు తరలించే రూట్స్, వాహనాల క్రమబద్ధీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఏర్పాటు చేయు బి.ఎం.సి. పాయింట్ లకు గ్రామాల నుంచి ఇక్కడికి పాలు తరలించేలా రూట్ ర్యాషనలైజేషన్ చేయాలని అన్నారు. నియోజకవర్గ మండల కేంద్రాల్లో ఎర్రుపాలెం మాదిరి బి.ఎం.సి. యూనిట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ మిల్క్ చిల్లింగ్ కేంద్రాల ద్వారా 5000 లీటర్ల పాల చిల్లింగ్, స్టోరేజ్ యూనిట్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ప్రతి బి.ఎం.సి. కేంద్రం యూనిట్ కంటేనర్ తో సహా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.నియోజకవర్గ మండలాల్లో బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు స్థలాల గుర్తింపు పూర్తైందని, ముందుగా ప్రహరీ గోడ, గేట్ నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని, ఈ పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. కాంపౌండ్ వాల్ అనంతరం కంటేనర్ మాడల్ లో బి.ఎం.సి. కేంద్రాల ఏర్పాటుకు టెండర్ ఆహ్వానించాలని కలెక్టర్ తెలిపారు. బి.ఎం.సి. కేంద్రాల నిర్వహణకు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందిస్తే నిధులు మంజూరు చేస్తామని, 4 మండలాలలో ఎర్రుపాలెం మాదిరిగానే విద్యుత్ సరఫరా పనులు చేపట్టాలని కలెక్టర్ ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి బి.ఎం.సి. యూనిట్ ఏర్పాటుకు గుర్తించిన భూములలో కాంపౌండ్ వాల్, గేట్ నిర్మాణం, బి.ఎం.సి. యూనిట్ టెండర్ ప్రక్రియ, విద్యుత్ సరఫరా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాల ఉత్పత్తి పెంచేందుకు డిసెంబర్ నెలలోపు 500 గేదెలు కొనుగోలు చేసి 250 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. పాల ఉత్పత్తి చేసే పాడి కుటుంబాలను గుర్తించి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా వారీగా పాడి పశువుల యూనిట్ గ్రౌండ్ చేయాలని, మండలానికి 50 యూనిట్లు డిసెంబర్ నాటికి గ్రౌండింగ్ కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం తక్కువ పశువులు ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి రెండు గేదెల చొప్పున పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.నవంబర్ 15 నాటికి పాడి పశువులు పంపిణీ చేసేందుకు అర్హులను గుర్తించి వారి జాబితా అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల యూనిట్ల సంబంధిత లబ్ధిదారుల కులాల కార్పొరేషన్ (ఎస్సి,బీసి, ఎస్టీ) కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. పాడి పశువుల యూనిట్ గ్రౌండింగ్ చేశాక పాలు ఎక్కడైనా అమ్ముకునే అవకాశం ఉందని, మన దగ్గర పాలు పోసే పాడి రైతులకు అందుబాటులో ఉన్న రివాల్వింగ్ ఫండ్ నుంచి 48 గంటల వ్యవధి లోగా చెల్లింపు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో కనీసం 90 శాతం స్వశక్తి మహిళా సంఘాలకు ఏం బి గ్రేడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముదిగొండ మండలంలో విఓఏ ల ఏం బి గ్రేడింగ్ పెరిగిందని, ఇదే పనితీరు కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలంలో విఓఏ ల ఏం బి గ్రేడింగ్ తగ్గడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. తల్లాడ మండల పరిధిలో విఓఏ సమావేశాలు రెగ్యులర్గా ఎందుకు జరగడం లేదు కారణాలు తెలుసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళా శక్తి కార్యక్రమ అమలు కోసం నిరంతరం స్వశక్తి మహిళా సంఘాల సమావేశాలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. రాబోయే రెండు నెలల తర్వాత నిర్వహించే సమావేశంలో సైతం పని తీరు మెరుగు కానీ పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని , పనిచేయడం ఇష్టం లేని పక్షంలో ఖమ్మం జిల్లా వదిలి ఇతర జిల్లాలకు బదిలీ చేసుకుని వెళ్లిపోవాలని కలెక్టర్ సూచించారు. కూసుమంచి మండలంలో 300 పైగా గ్రూపులకు గ్రేడింగ్ జరగక పోవడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల గ్రూపులకు గ్రేడింగ్ వచ్చే విధంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రణాళిక తయారు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ముదిగొండ, వైరా, రఘునా థపాలెం, మొదలగు మండలాలలో గ్రేడింగ్ పెరిగిందని సంబంధిత అధికారులను కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత పెరిగేలా పని చేయాలని సూచించారు. మహిళా సంఘాల సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహిస్తూ వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు.మహిళా శక్తి కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభసాటిగా నడిచేలా ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్లలో బాగా నడవని వివరాలను సీసీ ల ద్వారా సేకరించి వాటిని పరిశీలిస్తూ ఎందుకు నడవడం లేదు పరిశీలించి వాటి పని తీరు మెరుగయ్యేలా చూడాలని అన్నారు. మధిర, చింతకాని మండలాలు మహిళా శక్తి యూనిట్ గ్రౌండింగ్ బాగా చేశాయని కలెక్టర్ అభినందించారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ కాకపోవడానికి గల కారణాలు, ఎటువంటి యూనిట్ల గ్రౌండింగ్ కాలేదు కలెక్టర్ ఆరా తీశారు. సీసీలను ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేస్తూ , బ్యాంకర్లతో సంబంధం చేసుకుంటూ త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే సమావేశం నాటికి కనీసం 70 శాతం వరకు యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఐకెపి ద్వారా సన్న రకం ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. స్థానిక రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, రైతు ఎన్ని ఎకరాలలో పంట పండించాడో అంత పంట మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్డీఏ డిపిఎంలు, ఏపీఎం లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు పాడి పశువుల పంపిణీకి చర్యలు....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు, స్థానిక యువత లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలి**
**-మధిర నియోజకవర్గం ముదిగొండ మండల కేంద్రంలో ఇందిరా మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన, లైబ్రరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇందిరా మహిళా డైరీ ఏర్పాటులో భాగంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పాడి పశువులను సంబంధిత కార్పొరేషన్ల ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ మహిళా డెయిరీ చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చిల్లింగ్ యూనిట్ ఏర్పాటు చేసే స్థలం వెంటనే స్వాధీనంలోకి తీసుకొని ప్రహరీ గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముదిగొండ మండల పరిధిలో చిల్లింగ్ యూనిట్ సంబంధించి 5 పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పాల సేకరణ కేంద్రానికి కనీసం 10 మంది పాడి రైతులను ట్యాగ్ చేయాలని అన్నారు. పాడి పశువులను పంపిణీ చేసేందుకు మహిళా సంఘాల సభ్యులలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాడి పశువుల అంశంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించాలని, ప్రస్తుతం ఒకటి, రెండు పశువులు ఉన్న వారికి మరో రెండు పాడి పశువులు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల పంపిణీ కోసం లబ్ధిదారులను గుర్తించిన తర్వాత వారికి సంబంధిత కార్పొరేషన్ల (ఎస్సీ, బీసీ, ఎస్టీ) ద్వారా రుణం మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం ముదిగొండ మండలంలో ఉన్న గ్రంథాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, ఎంతమంది పాఠకులు ప్రతి రోజు గ్రంథాలయానికి వస్తున్నారు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులు హాజరవుతున్నారా, వారికి స్టడీ మెటీరియల్ అందించారా మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లైబ్రరీలో పుస్తకాల రిజిస్టర్, పుస్తకాల లెండింగ్ రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయాన్ని ప్రతి రోజు తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, దీని నిర్వహణ బాధ్యతలలో స్థానిక యువతను భాగస్వామ్యం చేయాలని, ముదిగొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ఈ లైబ్రరీ వినియోగించుకునేలా చూడాలని, గ్రంథాలయం మరమ్మత్తుల కోసం అవసరమైన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిటీడబ్ల్యూఓ విజయలక్ష్మీ, ముదిగొండ మండల ఎంపీడీఓ శ్రీధర్ స్వామి, తహసీల్దార్ సునీత ఎలిజబెత్, లైబ్రేరియన్ శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మామిడిగూడెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థికి కరాటే పోటీలో మొదటి బహుమతి

**సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**




శ్రీ చైతన్య మామిల్లగూడెం బ్రాంచ్‌కు చెందిన తానంగి యశ్విన్ కుమార్, క్లాస్ 6, స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన అండర్ 14 బాయ్స్ కరాటే పోటీలో డిస్ట్రిక్ మరియు స్టేట్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మొదటి బహుమతి గెలుచుకున్నారు. ఈ గొప్ప విజయాన్ని సాధించిన తానంగి యశ్విన్ కుమార్‌ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, మరియు ప్రిన్సిపాల్ నీరజ ,డీన్ సైదు బాబు మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సైబర్ మోసాలను అరికట్టాలి

**– సైబర్ నేరాలపై పోలీసు శాఖ అవగాహన సదస్సు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రజలకు నేరాల పట్ల వివిఎం బంజర్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. పెనుబల్లి మండలం పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ముత్తు లింగం ఆదేశాలతోఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు మెసేజ్ ద్వారా ఆశ చూపించి మోసాలకు పాల్పడతారని తెలిపారు. అటువంటి మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకుల పేరుతో అకౌంట్ల వివరాలు ఓటిపిలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో తెలియపరచకూడదని తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు అనేక మంది బలై పోతున్నారని ఎట్టి పరిస్థితిలో బ్యాంకు వివరాలను ఇతరులకు తెలియపరచవద్దని తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్లు పట్ల అప్రమత్తంమై పోలీసులకు తెలియపరిచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్స్ రాజమౌళి,బి. పుల్లయ్య, సురేష్, వి. వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం :

### బి. సత్యనారయణ సీఐ షి టీమ్స్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




బుధవారం షి టీమ్స్ గురించి అవగాహన కార్యమము లో సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్, కోదాడ క్రాస్ రోడ్ విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యమములో షీ టీం సీఐ. సత్యనారయణ మాట్లాడు తూమహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటే షి టీమ్స్ కి సమాచారమివ్వలని తెలిపారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712659222ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, షి టీం సభ్యులు చక్రధర్ రాజు, కిరణ్, 250 విద్యార్థినిలు హాజరైనారు

## జిల్లా గ్రంథాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్.







**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )–**

పట్టణపరిధిలోని జిల్లా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, గ్రంథాలయం లో పుస్తకాలు చదువుకోవటానికి గాను శాశ్వత సభ్యత్వం ఎంత, విద్యార్థులకు ఇచ్చే పుస్తకాలను రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా లేదా తదితర వివరాలను గ్రంథాలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు.గ్రంథాలయంలో స్టోర్ రూమ్ లోని పుస్తకాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ కురుస్తుందా, మరుగుదొడ్లు, ఫ్యాన్లు లైట్లు ఇతర సౌకర్యాలు ఉన్నాయని ఆరా తీశారు. పుస్తకాలకు ఇన్వర్డ్ నెంబర్ ఉన్నదా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఎంతో విలువైన, పురాతనమైన పుస్తకాలు ఉన్నాయని, వాటిని సరైన పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలు భద్రపరచడానికి గాను గోడకి అలమారాలు ఏర్పాటు చేయాలని, పుస్తకాలు శుభ్రపరచడానికి వ్యాక్యూమ్ క్లీనర్ లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కొత్తగూడెం తెలంగాణ భవన్ ప్రక్కన నూతనంగా నిర్మించిన గ్రంథాలయభవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పుస్తకాలు చదివేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయంలో పుస్తకాలను పోటీ పరీక్షలు, గ్రంథాలు, నవలలు తదితర వాటిని విభజించి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.నూతన గ్రంథాలయంలో మిషన్ భగీరథ అధికారుల ద్వారా పైప్ లైన్ ఏర్పాటు చేసి సంపు ద్వారా తాగునీటి ట్యాంకును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సుదూరం నుండి విద్యార్థులు చదువుకోవడానికి గ్రంథాలయానికి వస్తారని, మహిళా సంఘాల ద్వారా వారికి అందుబాటులో రూ 20లకే భోజనం క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. గ్రంథాలయ వార్షికోత్సవల సందర్భంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాలకు వచ్చి మన పురాతన గ్రంథాలను, పుస్తకాలను చదివి వాటి ప్రాముఖ్యతను అందరికీ తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, జిల్లా గ్రంథాలయ అధికారి ఏం నవీన్ కుమార్, లైబ్రేరియన్ జి. మృదులామణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విచారణ సజావుగా సాగేనా... ?

**-అక్రమాలు బయటపడేనా....?**

**-బాధితులకు న్యాయం జరిగేనా...?**

**-సొసైటీలో అక్రమాలపై విచారణ...**

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ :**




విశాల సహకార పరపతి సంఘములో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న తోట ప్రవీణ్ అక్టోబర్ 25న తెలంగాణ రాష్ట్ర రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారికి ఫిర్యాదు చేయగా డిస్ట్రిక్ కోపరేటివ్ ఆఫీసర్ అక్టోబర్ 28న విచారణ అధికారిని నియమించారు. సోమవారం ఖమ్మంలో జరిగిన గ్రీవెన్స్ లో తోట ప్రవీణ్, నల్లగట్ల రాజేష్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదును అందజేశారు. కల్లూరు సొసైటీలో పలు అవకతవకలకు పాల్పడ్డారని, ధాన్యం కొనుగోలు కమిషన్ గోల్మాల్ అయ్యాయని, సర్వీస్ రికార్డు ట్యాంపరింగ్ జరిగిందని, గతములో జరిగిన విచారణ లో అధికారులకు తప్పుడు వాంగ్మూలం ఇచ్చారని, 2006 నుండి 2021 వరకు సబ్ స్టాఫ్ కున్న వ్యక్తి స్టాఫ్ అసిస్టెంట్ గా పనిచేసినానని తప్పుడు వాంగ్మూలము ఇచ్చి అధికారులను, పాలకవర్గాన్ని మోసం చేసి సీఈఓ అయ్యాడనే ఆరోపణలపై కలెక్టర్ దృష్టికి తీసుకోవడంతో అట్టి ఫిర్యాదు కలెక్టర్ స్పందించారు. తక్షణమే విచారణ జరిపి నివేదికను సోమవారం లోపు అందించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం .డిసిఓ ఆదేశాలతో జిల్లా సొసైటీ అధికారిని ఉషారాణి కల్లూరు సొసైటీలో మంగళవారం విచారణ చేపట్టారు. ఈ విచారణ సజావుగా సాగేనా...? నిజాలు నిగ్గు తేలేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు బాధితులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా అధికారులు నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా, సొసైటీ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేలా నివేదికలు ఉండాలని మండల ప్రజలు అంటున్నారు. ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా రికార్డులన్నీ క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించి జిల్లా కలెక్టర్ చెంతకు చేరితే కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. సంవత్సర కాలం నుంచి అధికారులు చుట్టూ తిరిగి ప్రాధేయపడుతున్న, గతంలో విచారణ జరిగిన ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగకపోవడంతో జిల్లా కలెక్టర్ కలవడంతో ఇప్పటికైనా మాకు న్యాయం జరుగుతుందని బాధితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విచారణలో న్యాయం జరగకపోతే 51 ఎంక్వయిరీ చేసి సమగ్ర విచారణ జరిపితే సొసైటీ అక్రమాలు బయటపడే అవకాశం ఉందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



# కూనంనేని కృషివల్లే 'స్వచ్ఛ' కార్మికులకు వేతనాలు అమలు

**గుర్తింపు కార్డుల జారీతో 'స్వచ్ఛ' కార్మికులు భరోసా.**

**ఏఐటీయూసీ సిపిఐ పోరాట ఫలితంగానే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు.**

**పబ్లిసిటీ కోసం ప్రాకులాడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**

**30 మంది హెల్పర్లకు వేతనాలు వచ్చేంతవరకు ఆందోళన కొనసాగిస్తాం.**

**స్వచ్ఛ కార్మికుల యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు.**




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** స్వచ్ఛభారత్ పేరుతో ఇంటింటి చెత్త సేకరిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి మున్సిపాలిటీ నుంచి 10వేల వేతనాలు చెల్లించాలని, హరితహారం పేరుతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అనేక రోజులుగా ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనలకు స్పందించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారులతో చర్చించి చేసిన కృషితోనే స్వచ్ఛ కార్మికులకు వేతనాలు అమలయ్యాయి అని స్వచ్ఛ కార్మికుల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బాలాజీ హుస్సేన్ తెలిపారు. బుధవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని స్థానిక శాసనసభ్యులు కూనంనేని కోరగానే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులతో మాట్లాడి తమకు రూ 10వేల వేతనం గుర్తింపు కార్డులు జారీ అయ్యే విధంగా కృషిచేసారని, మొదటినుండి తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఆందోళనకు ఏఐటీయూసీ సిపిఐ అండగా నిలిచిందని పబ్లిసిటీ కోసం పాకులాడుతున్న వ్యక్తులు, సంఘాల పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని న్యాయమైన హక్కుల సాధన కోసం, 30మంది హెల్పర్లకు వేతనాలు, గుర్తింపు కార్డుల జారీ కోసం ఏఐటియుసిలో నాయకత్వంలో ఆందోళనలకు సిద్ధం కావాలని కార్మికులను కోరారు. తమకు వేతనాలు రాటానికి కృషిచేసి, సహకరించిన సిపిఐ, ఏఐటియుసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు, పాషా, నాగేంద్రబాబు, సతీష్, లాలు, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన ప్రక్రియను పరిశీలించిన నూకల





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మున్సిపల్ పరిధి లోని 13వ వార్డు, బాపూజీ నగర్ లో జరుగుతున్న కుల గణన ప్రక్రియను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు పరిశీలించారు. రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వే బాపూజీ నగర్లో జరుగుతున్న తీరుని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ నాయకుల బృందం పరిశీలించి ఎన్యూమరేటర్ లకు పలు సూచనలు చేసి సర్వే సరళిని గమనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమ్రరాజు విజయ్, పెంకి శ్రీను,మిరియాల కమలాకర్,సాంబయ్య, ఓలపల్లి రాంబాబు,అబ్దుల్లా,సదా శివ,షేక్ షఫీ, ఇమ్మానుయేల్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కేటీఆర్ తో దిండిగల భేటీ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ హైదరాబాదులో ఉన్న మాజీ మంత్రి కల్వకుంట్ల రామారావు తో మంగళవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజేందర్ కల్వకుంట్ల తారక రామారావు తో మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలను వివరించారు. త్వరలో కేటీఆర్ నిర్వహించనున్న పాదయాత్రకు జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొని సంఘీభావాన్ని తెలపడానికి సిద్ధంగా ఉన్నారని రాజేందర్ చెప్పారు. ఈ భేటీలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు సుదర్శనం రంగనాథ్ , 11 వ వార్డ్ కౌన్సిలర్ జే కె శ్రీనివాస్, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు ఎండి.నబీ పాల్గొన్నారు.

# పోడు భూముల్లో ఉన్న బోర్లకు విద్యుత్ మోటారు కలెక్షన్ ఇవ్వండి



రేంజ్ కార్యాలయం ఎదురుగా పోడు వ్యవసాయదారులు నిరసన



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాల భూముల్లో ఉన్న బోర్లకు మోటార్లు పెట్టుకునేందుకు విద్యుత్ కలెక్షన్ల అనుమతి ఇవ్వాలని పోడు సాగుదారు రైతులు బుధవారం చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదురుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పోడు సాగుదారులు మాట్లాడుతూ... అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం బీట్ పరిధిలో ఉన్న పోడు భూములను గత ప్రభుత్వం వెంకటాపురం గ్రామానికి చెందిన 37 మంది పోడు గిరిజన రైతులకు సుమారు 90 ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిందని. దీంతో రైతులందరూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు రైతులందరూ ఏకమై పామాయిల్ పంట వైపు మొగ్గు చూపడం జరిగిందన్నారు. దీంతో పోడు భూమిని చదును చేసి 15 బోర్లు వేయించామని, అలాగే ఒక్కొక్క బోర్ కింద విద్యుత్ శాఖ అధికారులకు రూ 7000 చొప్పున 15 డీడీలు కూడా కట్టామన్నారు. కానీ విద్యుత్ శాఖ అధికారులు బోర్లకు విద్యుత్ కలెక్షన్ ఇవ్వడానికి ఫారెస్ట్ అధికారుల నుంచి అనుమతిని అడిగారని. దీంతో ఫారెస్ట్ అధికారులను అనుమతి కోరగా వారు నిరాకరించడంతో ఈ రోజు రైతులందరూ కలిసి రేంజ్ కార్యాలయం ముందు నిరసన తెలిపడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు పంట పండించుకునేందుకు అనుమతిలుస్తుంటే ఫారెస్ట్ అధికారులు కావాలని చెప్పి విద్యుత్ కలెక్షన్లు ఇవ్వకుండా ఆటంకం కలిగిస్తున్నారని. దేవుడు కరుణించిన పూజారి వరుమివ్వని చందాగా ఫారెస్ట్ అధికారులు తీరు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై ఫారెస్ట్ రేంజ్ అధికారి సిహెచ్ ఎల్లయ్య ను వివరణ కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పోడుపట్టాలలో విద్యుత్ మోటార్లకు అనుమతి లేదన్నారు. కేవలం సోలార్ మోటార్ల ద్వారానే బోర్లు నడుపుకోవడానికి అనుమతి ఉందని పట్టాదార్ పాస్ పుస్తకంలో స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు.కానీ రైతులు దానికి విరుద్ధంగా విద్యుత్ కలెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోడు రైతులు చింటాం నరసింహారావు, తోట కృష్ణయ్య, జవ్వాది వీరభద్రం, మడివి కృష్ణ, మడి గోకరాజు, కుర్సం నాగరాజు, తాటి వెంకటేశ్వర్లు, తాటి వరమయ్య, మడి రాజు, తదితరు రైతులు పాల్గొన్నారు.

# 11 మంది చనిపోయిన యాక్సిడెంట్ కేసులో కింద కోర్టు శిక్ష ఖరారు




**కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** లక్ష్మీదేవి పల్లె మండలం లోతు వాగు శివారులో 2012 డిసెంబర్ 23న జరిగిన యాక్సిడెంట్ లో స్పాట్లో ఏడుగురు చనిపోగా నలుగురు హాస్పిటల్ లో తదుపరి చనిపోయారు. నలుగురు క్షతగాత్రులు అయ్యారు. అప్పటి కొత్తగూడెం త్రీ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ వి వెంకటస్వామి కేసు నమోదు చేసుకొని కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా 27 మంది సాక్షలను విచారించారు.విచారణ అనంతరము 2022 మే 19న అప్పటి రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దసాని నీలిమ ఇల్లందు మండలం లలితాపురం గ్రామ నివాసి కుంజా శివాజీ కి 304(ఏ)ఐపీసీ ప్రకారం రెండో సంవత్సరంలో కారాగార శిక్ష రూ 1000 ల జరిమానా, 337 ఐపిసి ప్రకారం ఆరు నెలల జైలు శిక్ష రూ 500ల జరిమానా, 338 ఐపిసి ప్రకారము రెండు సంవత్సరములు, రూ 1000లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానంలో అపీలు దాఖలా చేయగా,ఆ అప్పిలు విచారణ అనంతరము కింద కోర్టులో ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ అప్పీల్ ను కొట్టివేస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మంగళవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి ప్రాసిక్యూషన్ నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు( కోర్టు డ్యూటీ ఆఫీసర్ ) పి. సి.రామకృష్ణ లు సహకరించారు.

# ఇల్లందు ఏరియా మహిళా ఉద్యోగులకు కౌన్సిలింగ్





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు స్థానిక వైసిఓఏ క్లబ్ నందు ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్స్, జనరల్ మజ్దూర్ అందరికీ 16 కేటగిరీల ఉద్యోగ స్థానాల పై కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ ఓటు జిఎం బొల్లం వెంకటేశ్వర్లు నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తూ మహిళ బదిలీ వర్కర్,జనరల్ మజ్దూర్ లకు ఎంపిక చేయబడ్డ ఉద్యోగ స్థానాల పని స్వభావం, అర్హత ప్రమాణాలు, అనుభవం, తదితర అంశాలపై మహిళా ఉద్యోగులందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ.జి.యం గిరిధర్ రావు,డి.జి.యం పర్సనల్ మోహన్ రావు, మెడికల్ సూపర్డెంట్ జి. వి నరసింహారావు, అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక




గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- టిపిటిఎఫ్ నూతన మండల కమిటీని మండల పరిధిలోని శంభుని గూడెం ఆశ్రమ పాఠశాలలో ఆ సంఘం జిల్లా నాయకులు భూక్యాబాలు, గుగులోత్ కిషన్, గుమ్మడి సమ్మయ్య, శివ, గుమ్మడి పాపయ్య, శ్రీను, మురారి ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టిపిటిఎఫ్ మండల అధ్యక్షులుగా కురుసం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా రాంజీ తో పాటుగా ఐదుగురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉంటామని అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కమల, కృష్ణ ప్రసాద్, బుచ్చయ్య, నాగేంద్రబాబు, నరసింహారావు, రాజు, ప్రమీల, రమేష్, బొర్రయ్య, రఘుపతి, కాంతారావు, పార్వతీ, శిరోమణి, మురహరి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులకు ఆలయ కమిటీతోపాటు భక్తులు అభినందిస్తూ దీవించారు. కోరుకున్న కోరికలన్నీ నెరవేరాలని, అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందాలని వినాయకుడి కృప వారిపై నిండుగా ఉండాలని, సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం తాటిపల్లి శంకర్ బాబు, కొదుమూరి శ్రీనివాస్, అయిత ప్రకాశ్, అనూప్ ఖండేల్ వాల్, కేతేపల్లి అరుణ్ కిషోర్, నుకల ప్రవీణ్, సంకా శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, నాగాజయరామ్, చిత్తలూరి రాము పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి : తెలంగాణ జన సమితి



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)- రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయంలోని. సూపరిండెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు బరిగెల దేవదానం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు నూటికి 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా రైతు పండించిన పంటకు పెట్టిన పెట్టుబడి 50% కలిపి కమిషన్ నిర్ణయించిందని ఈ స్వామినాథన్ కమిటీ సిఫార్సును తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగం పండించిన పంటలకి వరి ధాన్యానికి క్వింటాకి రూ 3000 లు అందించి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. మిర్చికి క్వింటాకి రూ 25వేలు ఇవ్వాలని అదేవిధంగా పత్తి పంటకి క్వింటాకి రూ 10వేలు ఇచ్చి తేమశాతం తో సంబంధం లేకుండా ప్రభుత్వమే సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, నాయకులు మూల నాగిరెడ్డి, సురగంటి ప్రభాకర్ రెడ్డి, మేడిపల్లి రాజయ్య, మర్రి మధుసూదన్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి పై తప్పుడు ఆరోపణలను మానుకోవాలి

**డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య**

**కార్మికుల అనుమతితోనే యూనియన్ చందా రికవరీ**

**బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఎఐటియుసి పై ఐఎన్టీయూసి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, కార్మికుల అనుమతి తొనె వారి జీతం నుంచి రూ.500 చందా వసులు చేసామని వర్కర్స్ యునీయన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ తెలిపారు. ప్రతి సంవత్సరం పిఎల్ఆర్ బోనస్(దీపావళి) కార్మికులు యునీయన్ కు చందా రాయడం ఆనవాయితీగా వస్తోంది బోనస్ సాదించిన ఎఐటియుసి కి కార్మికులు సహకారాన్ని ఐఎన్టియుసి యునీయన్ జీర్ణించుకోలేక ఉనికి కొసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.ఇల్లందు ఏరియా కార్మికులు అన్ని గనులు, డిపార్ట్మెంట్ లవారు స్వచ్చందంగా సంతకాలు చేసారని, వారి అనుమతితోనే చందా రికవరీ జరిగిందని తెలిపారు. ఎఐటియుసి కి కార్మికుల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. అయితే ఈ విషయాన్ని ఎఐటియుసి తీవ్రంగా ఖండిస్తున్నదని వారన్నారు. గుర్తింపు సంఘం హోదాలో కంపెనీ ఎఐటియుసికి చందా కటింగ్ చేసి ఇచ్చే ఆనవాయితీ ఎప్పటినుండో ఉన్నదని, మిడి మిడి జ్ఞానం ఉన్న ఐఎన్టియుసి నాయకులు ఈ విషయం తెలియక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని వారు ఎద్దేవా చేశారు. యాజమాన్యం రికవరీ చేయమని ఉన్నత స్థాయి అధికారులకు ఉత్తర్వులు జారీచేసారని, అయితే టెక్నికల్ సమస్యలతో ఉత్తర్వులు ఆలస్యంగా రావడం మూలాన యునీయన్ చందా టెంపుల్ కోడ్ ద్వారా రికవరీ జరిగిందని,పూర్తి వివరాలు తెలుసుకోలేని వారు కార్మికులను తప్పు దొవపట్టిస్తున్నారని, ఎఐటియుసి ఎప్పుడు కార్మికుల పక్షాన ఉంటుందని వారి అభిప్రాయాలను గౌరవిస్తుందని, కార్మికులకు నష్టం జరిగే విధంగా ఎఐటియుసి పనిచేయదని, అందుకే కార్మికులలో105 సంవత్సరాలుగా కార్మికుల గుండెల్లో స్థానం సంపాదించుకుందని అన్నారు. ప్రభుత్వం అధికారంలో ఉంటేనే కనబడే సంఘం ఎఐటియుసి కాదని, గెలిచిన ఓడినా కార్మికుల సమస్యలపై స్పందిస్తునే ఉంటుందని తెలిపారు. ఎ ఎండకు ఆ గొడుగు పట్టే వారు నేడు కార్మిక నాయకులుగా చేలామని అవుతున్నారని దుయ్యబట్టారు. నిబద్ధత, నిర్మాణం కలిగిన నాయకులు ఎఐటియుసి నాయకులు అని అన్నారు. దీపావళి బోనస్ సందర్బంగా యునీయన్ కు చందా రాసిన ప్రతి కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన











రూ.1.35కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)- స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అశ్వారావుపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసి రూ.రూ.1.35కోట్ల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ క్రమంలో ముందుగా అశ్వారావుపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అనుసంధానంగా రూ.24.50 లక్షలతో మార్చురీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భూమి పూజ చేశారు. ఊట్లపల్లి గ్రామంలో ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తేమ శైతం తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు పారదర్శకంగా జరగాలని సూచించారు. ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు రూ.500ల బోనస్ ఒక్కొక్క క్వింటాలుకు అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. వినాయకపురం గ్రామంలో రూ.18.30 లక్షలతో కల్వర్టుల నిర్మాణం, రూ.17 లక్షలతో పంచాయతీ కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తిరుమలకుంట పంచాయతీ పాకలగూడెం గ్రామంలో రూ.7 లక్షలతో అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మొద్దులమడ గ్రామంలో గత వారం అగ్ని ప్రమాదంలో కాకా వీరయ్య ఇల్లు కాలిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి తాత్కాలిక ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించారు. గుంటిమడుగు గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనానికి భూమి పూజ చేశారు. నారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.18 లక్షలతో నిర్మించే వంట షెడ్డ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సూర్యంపేట గ్రామంలో గత పర్యటనలో కరెంటు వ్యవస్థ సరిగా లేదని గమనించి రూ.4 లక్షల నిధులు కేటాయించి నూతనంగా విద్యుత్ లైన్, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభోత్సవం చేశారు. దత్తత గ్రామం చెన్నాపురంలో అంగన్వాడీ కేంద్రం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.6 లక్షలతో పనులు ప్రారంభించారు. కావడిగుండ్ల గ్రామంలో నూతన అంగన్వాడీ భవనం నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు కేటాయించి భూమి పూజ చేశారు. గోపన్న గూడెం గ్రామంలో రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్లు రిటర్నింగ్ వాల్ పనుల ప్రారంభోత్సవం చేశారు. కాగా మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే జారెను ప్రజలు ఘనంగా ఆహ్వానించారు. ప్రతీ ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ అభివృద్ధి పనుల్లో ఎమ్మెల్యే మండలంలో పలుగ్రామాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన తహశీల్దార్



అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)- మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను తహశీల్దార్ కృష్ణప్రసాద్ బుధవారం తనిఖీ చేశారు. అశ్వారావుపేటలో జరుగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రక్రియను తహశీల్దార్ పరిశీలించి ఎన్యుమరేటర్లకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రతీ కుటుంబంకు సంబంధించి సమగ్ర వివరాలు సేకరించి విధిగా స్టిక్కర్లు అంటించాలని సూచించారు. ఇదిలా ఉండగా మండలంలో మొత్తం 116 బ్లాక్లుగా విభజించి 116 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఒక్కొక్కరూ 150 ఇళ్ళ వివరాలను నిర్దేశించిన తేదీ లోపు సేకరించనున్నట్లు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సమగ్ర సర్వేకు అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. సర్వేకు వచ్చిన అధికారులకు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు పారదర్శకంగా అందించాలని సూచించారు.

# కే ఓ సి లో వదిలే నీటిని తాగి మృతి చెందిన మూగజీవాలు





## క్షణాలలో మృతి చెందిన 16 మేకలు

## మనుషుల ప్రాణాలు పోయిన ఇంతేనా అని ప్రశ్నిస్తున్న లచ్చగూడెం గ్రామస్తులు

## మాకు ఎటువంటి సంబంధం లేదు అంటున్న సింగరేణి అధికారులు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని నుంచి వదిలే నీటిని తాగి బుధవారం 16 మేకలు మృతి చెందాయి. పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ప్రాణాలు ఎప్పుడు గాల్లో కలిసి పోతాయో అర్థం కావడం లేదని లచ్చగూడెం గ్రామస్తులు బొగ్గు రవాణా ఏ రహదారిపై కేవైసీలు చనిపోయిన మేకలతో ధర్నాకు దిగారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండి పడుతున్నారు. జబ్బ వెంకటేశ్వర్లు కు చెందిన మేకలు కాపరి ముసలయ్య సుమారు 30 మేకలతో ఓసిసి పరిసర ప్రాంతంలో మేతకు తీసుకెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఆ మేకల్లో 16 మేకలు కనిపించలేదు. వాటిని వెతుక్కుంటూ ఉండగా ఓసి పరిసర ప్రాంతంలో అక్కడక్కడ మృతి చెందిన మేకలు పడి ఉన్నాయి. వాటిని సేకరించి రోడ్డుపై పెట్టి లారీలను నిలుపుదల చేసి ఆందోళనకు దిగారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ సింగరేణి అధికారులతో చర్చించారు. బేతంపూడి పీఏసీఎస్ సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు మేకల రైతుకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్సై పి.శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతులు అధికారులతో చర్చిస్తున్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పరిశీలించిన ఆర్డీవో



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలో జరుగుతున్న సోషియో ఎకనామిక్ సర్వే ను కొత్తగూడెం ఆర్డీవో డి. మధు పరిశీలించినట్లు టేకులపల్లి తాసిల్దార్ బుధవారం నాగ భవాని తెలిపారు. మండలంలోని ప్రతిఒక్కరు తప్పనిసరిగా వారి కుటుంబ సభ్యుల వివరాలకు తప్పక నమోదు చేయించుకుని అధికారులకు సహకరించగలరని మండల ప్రజలను కోరారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

## తాసిల్దార్ ముజాహిద్

**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా బూర్గంపాడు మండలం లో తాసిల్దార్ ముజాహిద్ ఎంపీడీవో జమలారెడ్డి మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఎన్యూమరేటర్ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. అనంతరం సర్వే చేసిన ఇంటికి స్టికర్ ను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. మండలంలో మొత్తం 123 ఏమ్యూనరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, 123 మంది ఎన్యూమనేటర్లు 12 మంది సూపర్వైజర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన పేర్కొన్నారు. వారికి గ్రామపంచాయతీ కార్యదర్శులు సహకరిస్తారని, ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని దీని ద్వారా మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారు అనేది తెలుస్తుందన్నారు దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి



ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు, వారి ఆదాయ వివరాలు,ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు.ప్రజలు అందరూ ఇంటింటి సర్వే కు సహకరించాలని వారు కోరారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో అధికారులకు అవసరమైన ధ్రువపత్రాలు ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సహకరించాలని కోరారు తద్వారా తమ ఇంటికి సంబంధించి కుటుంబానికి సంబంధించి కులం కు సంబంధించి పూర్తి సమాచారాన్ని ఇచ్చిన వారవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సునీల్ కుమార్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు ,సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## పాల్గొన్న పార్లమెంటు సభ్యత్వ నమోదు కమిటీ మెంబర్ చెన్నయ్య



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగుదేశం పార్టీ ఇంటింటి సభ్యత నమోదు కార్యక్రమం చంద్రుగొండ మండలంలో ఘనంగా జరుగుతుందని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సభ్యత నమోదు కమిటీ మెంబర్ తేల చెన్నయ్య అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం ఆయన్నపాలెం గ్రామంలో చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యత్వం నమో కమిటీ మెంబర్ తెల చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచనలు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఖమ్మం పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా సాగుతుందన్నారు ప్రజలు కూడా స్వచ్ఛందంగా వచ్చి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటు సభ్యత హడాక్ కమిటీ సభ్యులు కుదుమూరి సత్యనారాయణ, మండల నాయకులు వారాధి సత్యనారాయణ, చాపలమడుగు వెంకటేశ్వర్లు, సున్నం శోభన్, బి విజయలక్ష్మి, బాలు ప్రసాద్, చిట్టిబాబు, లాల్ మహమ్మద్, కిరణ్, పోట్రూ వేణు, రామారావు, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారం లో జరిగిన టిపిటిఎఫ్ టేకులపల్లి మండల కౌన్సిల్ సమావేశంలో మండల అధ్యక్షులుగా బి.రామరాజు,మండల ప్రధాన కార్యదర్శిగా పి.సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని బుధవారం తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా ఎం.మోహన రావు,ఎ.వీరన్న,పి.నాగేశ్వరరావు, బి.వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా బి.మంగీలాల్, జి.నందా, పి.వెంకటేశ్వర్లు, జి.కుమారి , జిల్లా కౌన్సిలర్లుగా ఏ.రామ్మూర్తి, ఎం.ప్రశాంతి, వి.భాస్కరరావు, సిహెచ్.లక్ష్మయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.వెంకటరామయ్య సభ్యులుగా జి.రమేష్, బి.నరేష్ లను ఎన్నుకోవడం జరిగిందని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు ఎం.రామాచారి, జి.హరిలాల్ మాట్లాడుతూ జీవో 317లో స్థానికతను కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలోని అన్ని పండిట్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,సిఆర్టి లను రెగ్యులర్ చేయాలని,సిఆర్టిల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని డిఏలను విడుదల చేసి పిఆర్సి ఫిట్మెంట్ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.జగన్, బి.వాల్య,బుగ్గ వెంకటేశ్వర్లు, ఎర్రయ్య, రామారావు, కస్నా నాయక్ వసంతరావు, వీరన్న, శ్రీనివాస్ రావు, సమ్మక్క, స్వామి, రవి వర్మ,బిచ్చ, తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని ద్విచక్ర వాహనాల ప్రదర్శన

## ప్రారంభించిన ఆవునూరి మధు

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈ నెల 8వ తారీఖున మండల పరిధిలోని కాచనపల్లిలో జరుగు అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని బుధవారం ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద న్యూడెమోక్రసీ అళ్లపల్లి మండల కార్యదర్శి పూనెం రంగన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు జెండా ఊపి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో హిందూ మతోన్మాదం రోజురోజుకు పెరిగిపోతున్నదని మూడవ సారి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం హిందుత్వ ఫాసిజాన్ని మరింతగా పెంచి పోషిస్తున్నదని,ప్రభుత్వ సంస్థలను, భూములను,దేశ వనరులను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం ఆదివాసులను ఆపరేషన్ ఖగార్ పేరుతో అడవుల నుండి వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, స్వాతంత్రం వచ్చి 77సంవత్సరాలు అవుతున్న నేటికీ దేశంలో ప్రజల బతుకులు మారడంలేదని ఆయన విమర్శించారు. పేదప్రజల బ్రతుకులు మార్చటానికి, భూమి,భుక్తి దేశ విముక్తి కోసం విప్లవోద్యమంలో పనిచేసి తమ విలువైన ప్రాణాలను అర్పించారని, ఈక్రమంలో బూటకపు ఎన్కౌంటర్లలో అనేకమంది విప్లవకారులను రాజ్యం చిత్ర హింసలు పెట్టి కాల్చి



చంపిందని ఆవేదన చెందారు. ఆ అమరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9 వరకు పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సంస్మరణ సభలను నిర్వహిస్తున్నామని, అందులో భాగంగానే నవంబర్ 8న కాచన పల్లిలో ఐదుగురు అమరవీరుల సంస్మరణ సభ జరుపుతున్నామని, పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సభలో అరుణోదయ కళాకారులచే కాచనపల్లి అమరవీరుల నాటిక ప్రదర్శించబడుతుందని విప్లవ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాచనపల్లిలో ప్రారంభమైన ద్విచక్ర వాహనాల ప్రదర్శన జగ్గు తండా నుండి లక్ష్మీదేవిపల్లి వరకు జరిగింది. ఈ ప్రదర్శనలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బట్టు ప్రసాద్, డివిజన్ నాయకులు అటికం శేఖర్, మండల నాయకులు జర్పుల కిషన్, పివైఎల్ మండల కార్యదర్శి ఏనగంటి లాజర్, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఏనగంటి చిరంజీవి, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరప రాజేష్, రాందాసు, సత్యం, తాటి రామకృష్ణ, మాలోత్ శ్రీను, నరేష్, బన్ని, పూనెం రమేష్, తాటి రామకృష్ణ, ఇస్లావత్ సామ్య, పూనెం శివప్రసాద్, పెండకట్ల ప్రవీణ్, నగేష్, తాటి శ్రీను, జర్పుల రవి, సంపత్, చిన్న మల్లయ్య, ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సన్నరకం ధాన్యంపై రూ 500లు బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, సన్నరకం ధాన్యంపై రూ 500 లు బోనస్ పొందేలా చర్యలు తీసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో బుధవారం పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖా, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖా అధికారులతో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ 500లు బోనస్ ఇస్తున్నదని, బోనస్ పొందాలంటే రైతులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు. అన్ని శాఖల అధికారులు మేలైన ధాన్యానికి పొందుపరిచిన ప్రభుత్వ నిబంధనలను రైతులకు వివరించాలన్నారు. పాల్వంచ సొసైటీ ద్వారా రైతులకు మండలంలోని ప్రభాత్ నగర్ (రెడ్డిగూడెం), కరిగెట్టు, సోములగూడెం, సంగం, మున్సిపాలిటీ పరిధిలోని పెటచెరువు లలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశామని, మండలంలోని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి, సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సహాయ పౌరసరఫరాల అధికారి ఆర్ వర్ధరాజు, వ్యవసాయ శాఖాధికారి పి శంభో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్ శ్రీనివాసులు, సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూదన్ రావు, మైనేని వెంకటేశ్వరరావు, నిమ్మల సువర్ణ, భూక్యా కిషన్, వ్యవసాయ శాఖా ఏఈఓ లు అనురిక, సుజాత, శాంతి, సొసైటీ సీఈఓ జి లక్ష్మీనారాయణ, కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులల సొంత నిర్మాణానికి అవసరమైన సొంత స్థలాలను గుర్తించాలి



ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** సొంత భవనాలు లేకుండా అద్దె భవనాలు నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించి విధంగా చొరవ చూపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వారక అజిత అన్నారు. బుధవారంజరిగిన సమావేశంలో అజిత్ మాట్లాడుతూజిల్లాలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని గురుకులాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నుంచి ఇప్పటివరకు అద్దె భవనాల నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన స్థలాల అన్వేషణ కూడా ఇప్పటివరకు జరపటం లేదన్నారు. అదేవిధంగా బాత్రూంలో మరుగుదొడ్లు అనేకమైనవీ గృహ నిర్మాణానికి లేదా ఇతర అవసరాల రీత్యా మాత్రమే ఏర్పాటు చేసుకున్నా భవనాల్లో పాఠశాలలు కళాశాలలు నడపటంతో విద్యార్థులకు తీవ్రమైన ఇబ్బందులు తల ఎత్తుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ రకమైన చర్యలను గురుకులాలకు అవసరమైన సొంత భవనాలను ఇచ్చేదానిలో చొరవ చూపించాని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, ప్రణీత్ నాయక్, నరేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ చంద్రమౌళి





### పారిశుద్ధ కార్మికులు వారంలో ఒకరోజు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించాలి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ చంద్రమౌళి అన్నారు. బుధవారం చంద్రుగొండలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్టిక్కర్ వేసి ఇంటి యజమాని వివరాలను క్లుప్తంగా రాసుకోవాలన్నారు. స్టిక్కర్లు కూడా ఒకే వరుసలో వేసుకుంటూ వెళ్లి క్రమ సంఖ్యలో ఇంటి యజమానుల పేర్లను నమోదు చేయాలన్నారు. ఈ స్టిక్కరింగ్ కార్యక్రమం మూడు రోజులు గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. ఎవరి ఇంటికి ఐనా స్టిక్కరింగ్ రాకుంటే వెంటనే ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి, లేదా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్తే వెంటనే ఆ ఇంటికి కూడా స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందన్నారు. స్టిక్కరింగ్ అయిపోయిన అనంతరం సర్వే నిర్వహించే సమయంలో ఆయా గ్రామాల్లో టంకా వేయించి ప్రజలందరికీ తెలియజేస్తామన్నారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి పారిశుద్ధ పనులను పరిశీలించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న ఇంటి స్థలాల్లో పిచ్చి మొక్కలు, మురుగునీరు నిలువ లేకుండా, ఆ స్థల యాజమానికి తెలియజేసి వాటిని వెంటనే తొలగించేలా కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారంలో ఒకరోజు పారిశుద్ధ కార్మికులు పూర్తిగా ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిపడేసిన వాటర్ బాటిల్స్, సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, సిపిఎస్ అంబేద్కర్ పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ గుమ్మస్తా సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఎక్సైజ్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పిలుపు నిచ్చారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం మండల అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడారు. ఎం ఆర్ పి రేట్లు అధిగమించి అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సిండికేట్, బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలినీ ఇల్లందు ఎక్సైజ్ ఎస్ఐకి అక్టోబర్ 10 వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందనీ, ఫిర్యాదు చేసినప్పటికీ ఇల్లందు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉన్న సిండికేట్ వ్యవస్థ బెల్టు షాపులు యధావిధిగా అలానే ఉన్నాయి కాబట్టి వారిపై ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం వలన సేవాలాల్ సేన ఆధ్వర్యంలో 8న జరిగే ముట్టడి కార్యక్రమానికి సేవాలాల్ సేన నాయకులు నియోజకవర్గ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఇల్లందు ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిండికేట్ దళారి వ్యవస్థను రద్దు చేసి, వారి ఆగడాలను అరికట్టాలని,.. లైసెన్స్ వైన్ షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎమ్మార్పీ ధరకే మద్యాన్ని ప్రజలకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి వైన్స్ షాపుల్లో అన్ని రకాల మద్యాన్ని అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల జరగబోయే పరిణామాలకు సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులే బాధ్యత వహించవలసి వస్తుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ ,జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జర్పుల లాలు నాయక్, బోడ శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు పట్టుబడిన దొంగ

### 8 తులాల బంగారం బైకులు స్వాధీనం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ టౌన్ పోలీస్, జిల్లా సిసిఎస్ పోలీస్ వారు పాల్వంచ నవభారత్ ఏరియా జగ్గుతండా క్రాస్ రోడ్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పట్టు పడడం జరిగింది. అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకోని విచారించగా అంతర రాష్ట్ర దొంగ అయిన మహబూబాబాద్ జిల్లా కు చెందిన లింగయ్యతండా “ మాలోత్ రూప్లాల్ అలియాస్ లాలు నివాసి అని తెలిసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాలోత్ రూప్లాల్ ప్రస్తుతం కొత్తగూడెం లోని రాందాస్ తండా, హౌసింగ్ బోర్డ్ కాలనీ లో ఉంటున్నాడని తెలిపారు. ఇట్టి వ్యక్తి మందా కళ్యాణి అనే మహిళతో కలిసి గతంలో పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 ఆగస్టు నెలలో సీతారాంపట్నం ఏరియాలో ఒక ఇంటి తాళం పగలగొట్టి బంగారు ఆభరణాలు దొంగతనం చేసినట్లు, అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అమ్మవారి గుడిలో హుండీ పగలగొట్టి దొంగతనం చేసినట్లు, మహబూబాబాద్ కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళం పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం చేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో కంబాలపల్లి ఏరియాలో ఒక మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు, బూర్గంపాడు పీఎస్ పరిధిలో ఒక యూనికాన్ బైక్ ను దొంగతనం చేసినట్లు, సెప్టెంబర్ నెలలో పాల్వంచ ఇందిరానగర్ కాలనీలో మరో పల్సర్ మోటార్ సైకిల్ దొంగతనం చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా రూప్లాల్ చుంచుపల్లి పీఎస్ పరిధిలో ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో ఒక ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో నగదు దొంగలించినట్లు, తల్లాడ పీఎస్ పరిధిలో ఒక ఇంటి తాళం పగలగొట్టి ఈ ఇద్దరు వ్యక్తులు కలిసి నగదు దొంగతనం చేసినట్లు విచారణలో తెలిసిందన్నారు. పట్టుబడిన ఇట్టి వ్యక్తి వద్ద నుంచి 8 తులాల బంగారు నగలు, రెండు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని ఇట్టి వ్యక్తిని జ్యూడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఇట్టి వ్యక్తీ పై గతంలో చాలా కేసులు నమోదు అయి, పలుమార్లు జైల్ కు వెళ్ళినాడు. ఇతనితో కలిసి దొంగతనం చేసిన మందా కళ్యాణి అనే మహిళను వారం రోజుల క్రితం పాల్వంచ టౌన్ పోలీసు వారు అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# జీవిత భీమా పై జన సురక్ష అవగాహనా కార్యక్రమం



యస్బిఐ పూసుగూడెం బ్రాంచ్ మేనేజర్ రాజేంద్ర నాయక్

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూసుగూడెం బ్రాంచ్ మేనేజర్ బానోత్ రాజేంద్ర నాయక్ ఆధ్వర్యంలో జన సురక్ష అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భీమా సౌకర్యాలు వినియోగించుకోవాలనికోరారు. కుటుంబాలకు జీవిత భీమా చాలా అవసరమని, కేవలం అతి తక్కువ ప్రీమియం ఏడాదికి రూ 20, రూ 436లు చెల్లించే సౌకర్యం ఉన్నదని తెలిపారు.ప్రమాదవశాత్తు వ్యక్తికీ మరణం సంభవించిన, లేదా వైకల్యం పొందిన, వారి పై ఆధారపడిన వారికీ ఎంతో లబ్ధిచేకూరుతుందని తెలిపారు. 18 నుండీ 70ఏళ్ళ వయస్సు కల్గిన వారు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా ఈ పాలసీ కు అర్హులు అనీ, బ్యాంక్ లేదా పోస్ట్ ఆఫీస్ లో ఎక్కడ అయినా ఈ జీవిత భీమా చేయించుకోవచ్చని పేర్కొన్నారు, ఈ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి (పీయంజేజేవై), లేదా సురక్ష భీమా యోజన జీవితభీమా చేయించుకొని, నమ్ముకున్న కుటుంబాలకు ఆర్థికంగా ధీమాగా , ఈ భీమా సౌకర్యం వినియోగించు కోవాలని కోరారు. ఈ జన్ సురక్ష అవగాహనా కార్యక్రమం అక్టోబర్ 15నుండీ జనవరి 15వరకు ఉండనున్నట్లు అయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్, పంచాయతీ సెక్రటరీ కార్తీక్ , అంగన్వాడీ టీచర్ వెంకట లక్ష్మీ ఉపాధ్యాయులు బి.కిషన్ ,, ఏయన్ యం సీత గ్రామస్తులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ





**కరకగూడెం, సూర్య( మేజర్ న్యూస్)-** మండల అధ్యక్షుడు సిరి శెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ హడాక్ కమిటీ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు బుధవారం ప్రారంభించారు. సభ్యత్వం ఉండి ప్రమాదం జరిగి మరణిస్తే రూ 5 లక్షలు నామినికి ఇవ్వడం జరుగుతుంది. అలాగే మరణం ఎలా అయినా తక్షణ సాయంగా రూ 10 వేలు ఇవ్వడం జరుగుతుంది. అలాగే ప్రతి ఒక్కరు రూ 100 లతో సభ్యత్వం తుసుకోగలరు. అని చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ని బలోపేతం చేయాలి.రాబోయే పంచాయతి ఎన్నికలో అన్ని గ్రామ పంచాయతి పోటీలో ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమం లో హడాక్ కమిటి సభ్యులు. వట్టం నారాయణ. పోటు రాంగారావు. వాసిరెడ్డి చలపతిరావు. బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు తల్లూరి జగదీశ్వరారావు. గుండాల మండల అధ్యక్షులు తోలేం సంబయ్య. పినపాక అధ్యక్షులు తోట వెంకటేశ్వరారావు. ఆళ్లపల్లి మండల అధ్యక్షులు పరమేశ్వరచారి. మాజీ సర్పంచ్ బచ్చల భారతి. కంచేతి వెంకటేశ్వరరావు ఎస్ కే బేగం. పాయం లక్ష్మినారాయణ. వాసు. ఇల్లందుల నరసింహులు. వీసం సత్యనారాయణ. అవుదొడ్డి శ్రీను. కళ్యాణ్. రాజేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ చట్టాలను లెక్కచేయని గిరిజనేతరులను ఈ ప్రాంతం నుండి తరిమికొడతాం

### ఆదివాసీ పొలిటికల్ జేఏసి.....

**కరకగూడెం, సూర్య ( మేజర్ న్యూస్)-** 5 వ షెడ్యూల్డ్ ఏజెన్సీ ప్రాంతంలో 1/59, 1/70, పీసా చట్టాలు అమలులో ఉండగా ఈ చట్టాలకు వ్యతిరేకంగా కమర్షియల్ ఫంక్షన్ హాల్ కట్టొద్దని కరకగూడెం తహశీల్దార్ కు గతంలో ఆదివాసి సంఘాలు చట్టాలను కాపాడాలంటు ఫిర్యాదు చేసారు. స్పందించిన మండల తహశీల్దార్ అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలని చెప్పినప్పటికి 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ కొంతమంది బడ గిరిజనేతర్లు కరకగూడెం తహశీల్దార్ పై తిరుగుబాటు చేసిన విధానాన్ని ఆదివాసి సంఘాల తరపున తీవ్రంగా ఖండించారు.ఏజెన్సీ చట్టాలను అమలు చేస్తున్న తహశీల్దార్ పై దురుసుగా ప్రవర్తించి, వ్యంగ్యంగా మాట్లాడి, బెదిరింపు చర్యలకు పాల్పడినటువంటి వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి ఏజెన్సీ ప్రాంతం నుంచి వీరిని పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఆదివాసి హక్కుల కోసం రేపు



కరకగూడెంలో ఉదయం 10 గంటలనుండి ర్యాలీ,మరియు ఎంపీడీవో, తహశీల్దార్ కార్యాలయాలలో వినతి పత్రాలు ఇవ్వటం జరుగుతుంది. కరకగూడెం మండల ఆదివాసి ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై మన హక్కులకై పోరాడాలని కోరారు.ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ), జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం ఆదివాసి పొలిటికల్ జేఏసీ. ఆదివాసీ సంఘాలు అన్నీ కూడా కలిసి రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

### ఇండ్లకు స్టిక్కర్ లు అంటించిన అధికారులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం ప్రారంభమైంది.మధ్యాహ్నం నుంచి సర్వేలో 7 గురు పరిశీలకులు,73 ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన గృహాలకు స్టిక్కర్ లను అంటించే కార్యాచరణలో ఉన్నారు.సర్వేలో భాగంగా జూలూరుపాడు మండల వ్యాప్తంగా 73 మంది సర్వే ఎన్యూమరేటర్స్ మూడు రోజులపాటు ఇళ్లకు స్టిక్కర్ అంటించనున్నారు.మూడు రోజుల అనంతరం సర్వే ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన వివరాలు సేకరించి



నమోదు చేస్తారు. మండల ప్రజలు సర్వేకు వచ్చిన పరిశీలకులు ఎన్యుమరేటర్లకు తమ పూర్తి సమాచారం తెలియచేయాల్సి ఉంటుంది. వారికి ఎలాంటి జిరాక్స్ కాపీలు ఇవ్వవలసిన అవసరం లేదని అధికారుల నుంచి తెలిసిన సమాచారం.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి మోక్షం ఎన్నడో...

### రాజీవ్ గాంధీకి ఘోర అవమానం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం గత ఏడు సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పుల్లో భాగంగా విగ్రహాన్ని ప్రధాన రహదారి నుండి తొలగించి సంత బజారులో తాత్కాలికంగా ఉంచారు. రోడ్డు వెడల్పు పనులు పూర్తి అయినప్పటికీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రధాన రహదారిలో ఏర్పాటు చేయకుండా సంత బజార్ లో ఉన్న చెత్తకుప్పల్లో ఉంచడం పట్ల నిజమైన కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు దృష్టికి తీసుకెళ్లిన ఎటువంటి నాయకులలో ఎటువంటి చలనం లేకపోవడం పట్ల దివంగత నేత రాజీవ్ గాంధీ



అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించకుండా చెత్తకుప్పల్లో ఉంచడం ఆయనను అవమానించడమేనని ఆరోపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కాంగ్రెస్ అయినప్పటికీ రాజీవ్ గాంధీ విగ్రహం పై దృష్టి సాధించకపోవడం పట్ల కాంగ్రెస్ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు ఒక ఎమ్మెల్యే ఉన్నప్పటికీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని చెత్తకుప్పలో చూడటం బాధాకరమని స్థానికులు పెదవిరుస్తున్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులలో చలనం వచ్చి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రధాన రహదారిపై ప్రతిష్టించాలని కోరుతున్నారు.

# రోడ్డుకి మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగింపు

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన లగడపాటి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)-** జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా ముర్రేడు రెండవ వంతెన నిర్మాణం వల్ల శ్రీనగర్ అశోక్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు సర్వీస్ రోడ్డు నిర్మాణం జరుగుతుండగా రోడ్డుకి మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అడ్డంకిగా మారగా స్థానిక ప్రజలు శ్రీనగర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో అనేకసార్లు స్థానిక శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించి జాతీయ రహదారుల అధికారులకు, విద్యుత్ శాఖ అధికారులకు వెంటనే రోడ్డుకి అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని తొలగించాలని రహదారిని వెడల్పు చేయాలని ఆదేశించారు.ఈ క్రమంలో బుధవారం జాతీయ రహదారుల అధికారులు విద్యు శాఖ అధికారులు ఆ ట్రాన్స్ఫార్మర్ ని తొలగించారు. ఈ సందర్భంగా శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్ ప్రజలందరి తరపున స్థానిక శాసనసభ్యులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ముర్రేడు వంతెన రెండో పక్కన కూడా సర్వీస్ రోడ్డు త్వరగా నిర్మించాలని ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని ఎమ్మెల్యే ను కోరారు.

# ఉప ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మోదుగు జోగారావు



**కొత్తగూడెంఅర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని మేదర్ బస్తిలో మాదిగ జే.ఏ.సి. ముఖ్యనాయకుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ దేశ సంపద, వనరులను ప్రజలందరికి అందాలని ఆకాంక్షించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. బట్టి భవిష్యత్ లో ఎన్నో అత్యున్నత పదవులు అధిరోహించాలని దేశ సంపదను, వనరులను దేశ ప్రజలందరికి అందే విధంగా కృషి చేయాలని, దేశ రాజకీయాలలో తనదైన ముద్ర వేయాలన్నారు.అదే విధంగా యస్.సి.యస్.స్టీల రిజర్వేషన్ల ఉప వర్గీకరణను సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం డా.బి.ఆర్.అంబేద్కర్ కలిపించిన రిజర్వేషన్ సంపద ఫలాలు యస్.సి,యస్.స్టీ, కులాలలోని ఉప కులాల వారందరికి, అందే విధంగా యస్.సి.,యస్.స్టీ,ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో త్వరగా అమలు జరిగేటట్లు కృషి చేసి, ఉప కులాల జీవితాలలో వెలుగులు నింపి మరో అంబేద్కర్ గా చిర స్థాయిగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో టి.ప్రవీణ్, జి.కుమార్, యన్.చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబురాలను విజయవంతం చేయండి

**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం కలిగించటానికి సృజనాత్మకతను పెంపొందించటానికి "చెకుముకి" పరీక్షలు దోహదం చేస్తాయని ఈ పరీక్షలను చెకుముకి సైన్స్ సంబురాలుగా పాఠశాల స్థాయి లోను, మండల స్థాయి లోను జిల్ల స్థాయి లోను, రాష్ట్ర స్థాయి లోను నిర్వహిస్తున్నామని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు ఎ.కస్తూరి, కె.నాగేశ్వరరావు అన్నారు. ఈ పరీక్షలు భద్రాద్రి జిల్ల లో షుమారు 270 హైస్కూళ్ళలో వివిధ యాజమాన్యముల ప్రభుత్వ, జిల్ల పరిషత్, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్అన్ ఎయిడెడ్, అన్ని గురుకుల పాఠశాల ల్లో అన్ని మండలాల్లో నిర్వహించటం జరుగుతుందని షుమారు 25000 మంది విద్యార్థులు పాల్గొననున్నారని జిల్ల అధ్యక్ష కార్యదర్శులు కె.వీరభద్రం, యం.మోహనరావు తెలియజేశారు. నవంబరు 7 న పాఠశాల స్థాయిలోను నవంబరు 21న మండల స్థాయి లోను, నవంబరు 28న జిల్ల స్థాయిలోను, డిశంబరు 14,15,16 తేదీలలో రాష్ట్ర స్థాయి లో నిర్వహిస్తామని తెలియజేశారు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ కమీషనరు, జిల్ల విద్యాశాఖాధికారి ల అనుమతి పొందటం జరిగిందని తెలియజేశారు. పాఠశాల స్థాయిలో 8,9,10 తరగతులనుండి ప్రథమ స్థానం సాధించిన ఒక్కొక్కరిని 8వతరగతి,9వ తరగతి,10వ తరగతి ఈ ముగ్గురితో ఒక టీమ్ ను ఏర్పాటు చేసి ఆ టీమ్ మండల జిల్ల రాష్ట్ర స్థాయిలో సమైక్య కృషితో పాల్గొనేటట్లు చేస్తారు. ప్రతి స్థాయిలోను అనగా మండల స్థాయి నుండి తగు యోగ్యతా పత్రములు బహుమతులు ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి లోను జిల్ల స్థాయి లోను జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు ఎందరో పాల్గొని విజయవంతం చేస్తారని తెలియజేశారు.

## టేకులపల్లిలో జాగిలంతో గంజాయిపై పోలీసుల తనిఖీలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు పోలీస్ జాగిలంతో పాత గంజాయి నేరస్తులు, అనుమానితులు ఇళ్లల్లో నిర్మానుష్య ప్రదేశాలలో టేకులపల్లి పోలీసులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. సిఐ తాటిపాముల సురేష్, టేకులపల్లి ఎస్ ఐ పోగుల సురేష్, జాగిలం హ్యాండ్లర్ వెంకటేష్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ వారి తనిఖీలతో పాటు స్థానికులు కూడా ముందుకు వచ్చి గంజాయి వంటి డ్రగ్స్ సమాచారాన్ని పోలీస్ కి అందిస్తే మరింత త్వరగా మత్తు రహిత సమాజాన్ని చేరుకోగలము అని , అదేవిధంగా గంజాయి అమ్మి డబ్బు సంపాదించాలని చూసినా, గంజాయి సేవించినా కూడా కఠినమైన శిక్షలు ఉంటాయని అని సిఐ హెచ్చరించారు.

## 23 వ వార్డులో ప్రారంభమైన ఇంటింటా కులగణన, సమగ్ర సర్వే



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ 23 వ వార్డు కూలీ లైన్లో ఇంటింటా కులగణన, సమగ్ర సర్వే కార్యక్రమం ఎన్యుమరేటర్స్ ఆర్పీలు సూపర్వైజర్ తో కలిసి ప్రారంభించడం జరిగిందని కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగాశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటా సమగ్ర సర్వే ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్స్ వచ్చి సర్వే చేయడం జరుగుతుందన్నారు.ఈ సర్వేలో సూపర్వైజర్ 23 వ వార్డు బిల్ కలెక్టర్ రమేష్, ఎన్యుమరేటర్స్ ప్రగతి టీచర్, ఆర్. పి.మీరాబాయి, ఎండి . జరీనా, అంగన్వాడి టీచర్ కె. ధనలక్ష్మి, వార్డు పెద్దలు మహిళాలు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎం (పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సిగా భాద్యతలు చేపట్టిన కె.శ్రీనివాస రావు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** జిఎం(సెక్యూరిటీ) గా బాధ్యతలు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస రావు ని ఇటీవల యజమాన్యం జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్సి గా బదిలీ చేస్తూ యజమాన్యం ఉత్తర్వులు జారీ చేయటం జరిగినది. ఈ నేపద్యం లో జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి గా కె.శ్రీనివాస రావు బుధవారంన బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పర్సనల్ ,ఇతర డిపార్ట్మెంట్ అధికారులు కె.శ్రీనివాస రావుని సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గౌస్ పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం



సన్మానించిన అధికారులు, నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని ఆర్సిహెచ్పి టెంపుల్ ఆవరణలో ఎస్కే గౌస్ (ఐఎన్టియుసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ) ఆర్ సిహెచ్పిలో జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మెడికల్ ఇన్వాల్యుడ్ అయిన సందర్భంగా వారు పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, మాజీ జెడ్ పి చైర్మన్, కంచర్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌస్ గురించి ఎంత చెప్పినా తక్కువే అని సింగరేణి సంస్థలో లి32లి సంవత్సరాలు సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఇన్వాల్యుడ్ అవ్వడం జరిగిందన్నారు. ఆయన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, ఉద్యమంలో చురుకైన పాత్ర వహించడం జరిగిందని, ఎలాంటి సందర్భం ఆయన చనిపోయిన లేదా ఏ కార్యక్రమమైనా ఆయన తనకు ఇచ్చిన బాధ్యతను తప్పకుండా నిర్వర్తిస్తారని కుల మతాలకతీతంగా తన బాధ్యతలు నిర్వహిస్తారన్నారు. కొత్తగూడెం ఏరియాలో గౌస్ బాయ్ అంటే తెలియనోళ్లు లేరని ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరిస్తూ, యోగక్షేమాలు కోరుకుంటారని,వారికి రిటైర్మెంట్ లైఫ్ వారి కుటుంబంతో కలిసి ఉండాలని, అలాగే వారికి ఆయురారోగ్యా లతో పాటు అష్టైశ్వర్యాలు కలగాలని వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ఎస్ ఓ డి జి యం కోటిరెడ్డి,రిటైర్డ్ ఏజీఎంవెంకటేశ్వర్లు, జేబీఎస్ చౌదరి, ఆకులను కనకరాజు, నాగ సీతారాములు, కోనేరు పూర్ణచంద్రరావు, ఆన్నోటి నాగేశ్వరరావు, పీతంబర్రావు,ఎస్ఎస్ఓ శ్రీనివాస్, కరీముల్లా, లింగ మదన్మోహన్ , కే రాములు, గట్టయ్య,,ట్రెజరర్ భీముడు, బ్రాంచి కార్యదర్శులు విప్లవ్ రెడ్డి, సకినాల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష,కే.నట్రాజ్, శనగరపు కుమార్, ఈ మోహన్ రెడ్డి, డి.శంకర్ బాబు, సి.హెచ్ సంగారావు,సాగర్, నాయకులు యాకుబుద్దీన్, రమాకాంత్, సలిగంటి శ్రీనివాస్, మంతెన నరసింహారావు, క్రాంతి, నరేష్, కోటి, విజయగిరి శ్రీనివాస్మి, ఆంజనేయులు, మసూద్ భాయ్, రవి రాంబాబు, కేకే, కృష్ణ జక్కుల సత్తి, తుగర్ రాజశేఖర్, ముస్తఫా, తుమ్మల శీను, నెంబర్ సత్తి , వెంకన్న, రాజశేఖర్, షటిల్ టీం,అన్ని యూనియన్ నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించిన సీఐ ఇంద్రసేనారెడ్డి




### సీనియర్ సిటిజన్స్ ఫేక్ కాల్స్,ఓటిపిలతో అప్రమత్తంగా ఉండాలి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** మండల పత్తి ఉప మార్కెట్ వద్ద ప్రజలకు సైబర్ నేరాల పట్ల జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కల్పించారు. మార్కెట్ లోని ప్రజలతో సిఐ మాట్లాడుతూ వ్యవసాయ పంటలు చేతికొస్తున్న తరుణంలో రైతులు, వృద్ధులు, ప్రజలు మార్కెట్లో పత్తిని విక్రయించేందుకు వస్తుంటారని, ఈ సందర్భంలో అధిక మొత్తంలో డబ్బులు బ్యాంకు ఖాతాలకు లావాదేవీల రూపంలో వెళుతుంటాయని,ఇదే అదునుగా సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలోని సొమ్మును కాజేసేందుకు మీకు తెలియని నెంబర్లతో ఫోన్ చేసి ఓటీపీలు, ఎస్ఎంఎస్ ల ద్వారా వివరాలు తీసుకునే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని, వాటిని అరికట్టేందుకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు సీఐ చెప్పారు. పరిచయం లేని వ్యక్తుల ఫోన్ నెంబర్లతొ వచ్చే కాల్స్ కు ప్రజలు తమ బ్యాంకు ఖాతా వివరాలను,ఆధార్ నెంబర్ ను తెలపవద్దని సూచించారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్(వృద్ధులు) అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.తెలియని ఫోన్ నెంబర్ తొ మాట్లాడే వ్యక్తిపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే 1930 లేదా 100 డయల్ చేయ్యాలని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మండల ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు మల్లయ్య, శ్రీనివాసరెడ్డి, కానిస్టేబుళ్లు వెంకట్, కోటేశ్వరరావు, కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) :** మండలాపరిధిలోని నాచారం, గుండుగులపల్లి, దమ్మపేట గ్రామాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ధాన్యం రవాణా విషయంలో లారీల కొరత లేకుండా చూడాలని, ధాన్యం ఎక్కువగా వచ్చే సెంటర్లో ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు.అనంతరం దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు రెవెన్యూ, వ్యవసాయ అధికారుల సమన్వయంతో రాష్ట్ర సరిహద్దుల ద్వారా వరి ధాన్యం అక్రమ రవాణా కాకుండా పటిష్టమైన బందోబస్తు చేపట్టాలని, విధి నిర్వహణలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో టీఎం సివిల్ సప్లై బాబు, డి సి ఓ ఖుర్షీద్, దమ్మపేట తాసిల్దార్ నవీన్మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





## నవంబర్ 20 లోగా పరిష్కరించకపోతే సమ్మె కి సిద్ధం అవుతాం

### ప్రభుత్వానికి ఎ.జె.రమేష్ హెచ్చరిక

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 40 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదని,ఈ మొద్దు నిద్ర వదలకపోతే ఈ నెల 20 తర్వాత ఏ క్షణమైనా సమ్మె లోకి వెళ్తామని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జె.రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని,కార్మికుల పాలిట మరణ శాసనం లా ఉన్న మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ప్రమాద భీమా,ఈ ఎస్ ఐ ,పి ఎఫ్ సౌకర్యాలను కల్పించాలని, కారోబార్,బిల్ కలక్టర్ లకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని,విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు రూ 10 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్,సీఐటీయూ ఆధ్వర్యంలో కలక్టరేట్ ధగ్గర ధర్నా చౌక్ లో ఒక రోజు దీక్ష చేసి,కలక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు తోకల నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఎ.జె.రమేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన నిరవధిక సమ్మె సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదని,కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా,నిరవధిక సమ్మె సందర్భంగా కార్మికుల టెంట్ ల దగ్గరకు వచ్చి పై సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు ఈ కాలంలో పరిష్కరించలేదని అన్నారు. ముఖ్యమంత్రి మొదలు మంత్రి సీతక్క,కమీషనర్ తదితరులకు గత 11 నెలల కాలం లో పదుల సంఖ్యలో కలిసి వినతి పత్రాలు ఇచ్చామని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక రోజు సమ్మె చేశామని,కలక్టరేట్ ల ముందు సుమారు ఆరు సార్లు ధర్నాలు చేశామని,చివరికి హైద్రాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేశామని అన్నారు.అయినప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అన్నారు.మంత్రిని కలిసిన ప్రతి సందర్భంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని అన్నారు.కరోనా సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ప్రభుత్వం తో కీర్తించబడిన గ్రామ పంచాయతీ వర్కర్లకు పేరు మాత్రమే మిగిలిందని అన్నారు.గత ప్రభుత్వం లో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన కార్మికులు మార్పు కోరి కాంగ్రెస్ ని అధికారం లోకి తెచ్చుకుంటే,అంతకంటే దుర్మార్గంగా పాలన కొనసాగిస్తున్నారని ఎ.జె.రమేష్ అన్నారు.విధి నిర్వహణలో ప్రమాదాలకు గురై మరణించిన,గాయ పడిన కార్మికులకు నష్ట పరిహారం ఇవ్వడం లేదని,వయసు ఐపోయిందనే పేరుతో కార్మికులను ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కుల గణన సర్వే లో సైతం గ్రామ పంచాయతీ కార్మికులను ఉపయోగిస్తున్నారని,ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని.జిల్లా లో మూడు నుండి ఎనిమిది నెలల వరకు పెండింగ్ వేతనాలు వున్నాయని అన్నారు.ప్రతి పనికి గ్రామ పంచాయతీ కార్మికుడు అవసరమైన ప్రభుత్వానికి కార్మికుడి కుటుంబం,కనీస వేతనం,ప్రమాద భీమా తదితర సమస్యల పరిష్కారం లో తీవ్ర వివక్ష చూపుతున్నదని అన్నారు.ఇదే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తే నవంబర్ 20 తర్వాత ఏ క్షణమైనా సమ్మె లోకి వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీక్ష అనంతరం కలక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించి,కలక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం కలక్టరేట్ కార్య నిర్వహణ అధికారి రమాదేవి,జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కార్యనిర్వహణాధికారి రమణారావు లకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.దీక్ష,ధర్నా కార్యక్రమానికి సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి కుమార్,సహాయ కార్యదర్శులు కె.సత్య, డి.వీరన్న,జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,నిమ్మల మధు,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు,రామ కృష్ణ, యాకుబ్, సురేష్, వెంకన్న, కళ్యాణ్, విజయ్, రుక్మందరావు, చెన్నకేశవవులు, మనోజ్ రెడ్డి,విజయలక్ష్మి, రేవతి, భవాని నాయకత్వం వహించారు.

# వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, వన మహోత్సవం





**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) -** వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం మల్లారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మణిదీప్ పాల్గొని మల్లారం గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి, ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కళాశాల, అసోసియేట్ డీన్ డాక్టర్ జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరు పోషక ఆహారాన్ని తీసుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, వ్యాయామం చేయటం, ఆటలు ఆడటం, ప్రతిరోజు కొంత దూరం నడవటం వంటి ఆరోగ్యకరమైనటువంటి అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. అనంతరం డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు రాకుండా అదే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. అనంతరం మల్లారం గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం లోని రోడ్ల పక్కన, రైతు వేదికలో మొక్కలు నాటారు. ఈ హరితహారం కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో, భూమిలో సేంద్రియ పదార్థాన్ని పెంపొందించడం, భూతాపాన్ని నివారించుటలో పచ్చని చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి ఒక్కరూ విధిగా తమ పరిసరాలలో పచ్చదనం ఉండేలా మొక్కలు నాటాలి అన్నారు. తర్వాత విద్యార్థులు రాత్రి జరిగేటువంటి క్యాంపు ఫైర్ సాంస్కృతిక కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం అధికారులు డాక్టర్ ఎం. రాంప్రసాద్, డాక్టర్ పి. రెడ్డి ప్రియ, డాక్టర్ టి. శ్రావణ్ కుమార్, గ్రామ ప్రజలు, కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కార్యక్రమం

## సీనియర్ సిటిజన్స్ ఫేక్ కాల్స్,ఓటిపి లతో అప్రమత్తంగా ఉండాలి



**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)-** పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుంది. సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి రోహిత్ రాజ్, ఆదేశాల మేరకు బుధవారం సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ వారు మాట్లాడుతూ ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయన్నారు. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు ఇంటర్నెట్ పై ఆధారపడి ఉన్నారన్నారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా వినియోగదా రకాలు సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు. ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశాము అని తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్స్ ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినది, హాస్పటల్ లో డబ్బు కట్టాలి, ఆధార్ అప్డేట్ చేయాలి, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారని తెలిపారు. అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమంటారని ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దు అని తెలిపారు. మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు. మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు.. ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు. మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధానం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కున్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతున్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు పలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమౌంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవాలంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపుతారని అలాంటివి అసలు నమ్మవద్దన్నారు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దని ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉందన్నారు.ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, ఎస్సై మస్తాన్,సైబర్ వారియర్ డబ్ల్యు పిసి ప్రణతి హాజరయ్యారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)-**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే లో భాగంగా జిల్లాలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సర్వేను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్యునరేటర్ సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. అనంతరం సర్వే చేసిన ఇంటికి స్టికర్ ను అంటించారు. అనంతరం సర్వేలో తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన చర్యలపై ఎమ్యునేటర్ కు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందన్నారు. జిల్లాలో మొత్తం 2761 ఏమ్యూనరేషన్ బ్లాక్ లు ఉన్నాయని, అన్ని బ్లాక్ లకు అమ్యూనరైటర్లను నియమించామన్నారు. ఒక్కో ఇమ్యునరేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని దాని ద్వారా రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక,ఆర్థిక విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి ఆదాయ వివరాలు, ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధు లుగా ఎవరైనా ఉన్నారా, వారి ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు.ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు,సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలి

## -జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ,-కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం










**కొత్తగూడెంక్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)-**
పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో సబ్ డివిజన్లో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బందికి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేశారు. ఈసిజీ, గైనకాలజీ, బీపి, షుగర్, దంత సమ స్యలు, కళ్ళ పరీక్షలు, ఆర్థోపెడిక్, యురాలాజీ, ఫిజియో తెరపి, గుండె సంభంధిత పరీక్షలు, రక్త పరీక్షలు చేసే విధంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ తెలియ ఁజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని మాట ్లాడారు. పోలీస్ శాఖలో భర్తీ అయినప్పుడు కఠినమైన శిక్షణతో, పూర్తి శారీరక సామ ర్థ్యంతో, ఆరోగ్యంగా శిక్షణా కేంద్రాల నుండి ప్రజలకు సేవలు అందించడానికి బయటకు రావడం జరుగుతుందన్నారు. విధులలో చేరినప్పటి నుండి నిత్యం శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ప్రజలకు సేవలందిస్తూ పోలీసులు విశ్రాంతి లేని జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు. చాలా సందర్భాల్లో నిద్రాహారాలు మాని విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల పై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. పోలీసులు అప్పుడప్పుడు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితి సరిగా లేనప్పుడు కూడా తప్పనిసరిగా విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. అందుకే జిల్లాలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో సబ్ డివిజన్ల వారీగా పోలీసు అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సబ్ డివిజన్లోని పోలీస్ అధికారులనీ జిల్లా ఎస్పీ అభినందించారు. అదేవిధంగా నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ,తాము అడగగానే పోలీస్ కుటుంబాలకు కూడా వైద్య చికిత్సలు చేయడానికి విచ్చేసిన వైద్య బృందానికి కూడా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య వృత్తి కూడా చాలా బాధ్యతాయుతమైన వృత్తి అని కొనియాడారు. అనంతరం ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులందరినీ శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, పట్టణంలోని ప్రముఖ వైద్యులు నాగరాజు, కృష్ణ ప్రసాద్, రంగారావు, రాజశేఖర్, ప్రవీణ్, సీఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, రమేష్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, కృష్ణారావు, నరసింహారావు, లాల్ బాబు, ఇతర పోలీసులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
బీజేపీ సభ్యత్వ నమోదు అభియాన్ లో భాగంగా స్థానిక లడక బజార్ లో 189, 190 పోలింగ్ బూత్ లలో సభ్యత నమోదు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సభ్యత నమోదు కార్యక్రమములో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, డా.శీలం పాపారావు పాల్గున్నారు. ఈ సందర్భంగా శీలం పాపరావు మాట్లాడుతు ప్రపంచంలో అతిపెద్ద పార్టీ గా ఉన్న బీజేపీ లో సభ్యులుగా చేరటానికి ప్రజలు ముఖ్యంగా యువత ముందుకు రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ లో అధికారం కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు,గడ్డం శ్రీహరి ప్రధానకార్యదర్శి, పగడాల నాగేంద్రబాబు, ఖమ్మం టౌన్ ప్రధాన కార్యదర్శి, గడిలా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలి

## -సొసైటీ చైర్మన్ అనంతు కాశయ్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బోదులబండ ప్రాథమిక వ్యవసాయ సహాకార పరపతి సంఘం చైర్మన్ అనంతు కాశయ్య పేర్కొన్నారు. మండలం లోని బోదులబండ సోసైటీ ఆధ్వర్యంలో రైతులకు నూతనంగా మంజూరైన రుణాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.అందులో భాగంగానే బోదులబండ సోసైటీలో పరిధిలోని రైతులకు రూ.30 లక్షలను కొత్తగా రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 48 మంది రైతులకు రూ.20 .50 లక్షలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం వ్యవసాయం కు పెద్దపీట వేస్తుందని అన్నారు. సోసైటీలను బలోపేతం -చేసేందుకు కార్యచరణ ను రూపొందిస్తున్నట్లు తెలిపారు.అనంతరం దాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలోసొసైటీ సీఈఓ నాగేశ్వరరావు,ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగేశ్వరరావు,డిసిసిబి బ్రాంచ్ మేనేజర్ టి ఇందు,సూపర్వైజర్ నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటలను పరిశీలించిన కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి... రామడుగు వాణి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండల పరిధి లోని చేగోమ్మ గ్రామంలో మిరప తోటలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతుల పురుగుమందు వాడే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు మిర్చి పంటలో ఆశిస్తున్న పురుగులు తెగుళ్ల నివారణ మార్గాలను పిసికారి చేయవలసిన సమగ్ర సస్యరక్షణ చర్యలతొ మిరపలో ఆశించే తెగులును నివారించవచ్చని వివరించారు అలాగే మిరపలో కాండం కుళ్ళు తెగులుతోపాటు కొమ్మ కుళ్ళు తెగులు కూడా ఈ మధ్యకాలంలో గమనించడం జరిగిందని తెలిపారు. కొమ్మ కుళ్ళు తెగులు సోకిన మొక్కల ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్పడి ఆ తర్వాత ఆకులు మరియు కొమ్మలు తలలు వాల్చి వాడిపోయి ఎండిపోతాయి. ఈ తెగులు నివారణకు మెటిరాం 55% మరియు పైరాక్లోస్ట్రోబిన్ 5% మందులు లీటరు నీటికి మూడు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయడం వల్ల ఈ తెగులును నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో చేగొమ్మ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి రవి కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం!

## - ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. బుధవారం మండలంలోని కొండాయిగూడెం, కామేపల్లి సొసైటీల ఆధ్వర్యంలో పండితాపురం, కొత్త లింగాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకునే రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కల్పిస్తున్నామని చెప్పారు. గత బి ఆర్ ఎస్ పాలకులు రైతులను నిలువునా ముంచారని వారు ఇప్పుడు రైతుల పట్ల ప్రేమ ఉన్నట్లు దొంగ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. అలాంటివారు ఇప్పుడు రైతులు, ప్రజల వద్దకు వెళ్లి వారిని నమ్మించడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నారని వారిని నమ్మే పరిస్థితిలో రైతులు, ప్రజలు లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు ఉన్నా నెరవేస్తూ వస్తుందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన బిఆర్ఎస్ నాయకత్వం దాన్ని కప్పించుకోవడానికి ప్రజల వద్ద దొంగ నాటకాలకు తెర లేపిందని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు ఇతర అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్, సహకార సంఘాల అసిస్టెంట్ రిజిస్టర్ కే శ్రీనివాసరావు, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, తహసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్, అగ్రికల్చర్ ఏవో తారా దేవి,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, సీఈవోలు ముత్తయ్య, నాగయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి ఇల్లందుమార్కెట్ కమిటీ డైరెక్టర్లు బావ్ సింగ్, గబ్రూ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తే అహ్మద్ మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీత లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి(కారేపల్లి)గ్రామంలో నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లు..

## -మండల పరిషత్ అధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్






**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**

సింగరేణి గ్రామంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సందర్శించి,సమయంలో స్థానికులు మరుగు దొడ్లు నిరుపయోగంగా ఉన్న సంగతిని ఎమ్మెల్యేకి చెప్పటంతో వెంటనే మండల పరిషత్ ఎంపీడీవోతోని ఫోన్ లోమాట్లాడి ఈ మరుగుదొడ్లకు కావలసిన కరెంటు నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా చెప్పారు.దానికి త్వరలోనే సౌకర్యాలు కల్పిస్తామని ఆయన తెలిపారు.బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్ల నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న ఉపయోగం లేకుండా పోయింది.మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం ప్రజలు బస్సు ప్రయాణాలను చేసేటువంటి బసాట్ండ్ సెంటర్లో నిరుపయోగంగా ఉన్న మరుగు దొడ్లు.ఈ మరుగుదొడ్లను మాదారం డోలామైట్ సమస్థ నిర్మాణం జరిపి మూడు సంవత్సరాలు కావచింది.ఇప్పటివరకు కరెంటు సౌకర్యం నీటి సౌకర్యం లేక నిరుప యోగంగా ఉన్నాయి.మండల పరిషత్ నుంచి కానీ గ్రామపంచాయతీ గాని తమ నిధులనుండి ఈ సౌకర్యాన్ని కల్పించవచ్చుని స్థానిక ప్రజలు కూరు ్చన్నారు. ఇప్పటికైనా డోలమైట్ యాజమాన్యం స్పందించి సౌకర్యాలు కల్పించవలసిందిగా స్థానికులు ప్రయాణికులు కోరుచున్నారు. మండల పరిషత్ అధికారిని వివరణ కోరగా..డోలమైట్ సమస్థ విశాఖపట్నం అధికారితో మాట్లాడగా వారు తొమిమ్రదో తారీఖున మేము వస్తామని చెప్పారని మండల పరిషత్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోని, వీర ప్రతాప్. భీముడు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి.హెచ్.పి ఉద్యోగి షేక్ గౌస్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు

## -ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆర్ - సి.హెచ్.పి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 31 సం.లుగా సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయి పదవి విరమణ చేయుచున్న షేక్ . గౌస్ ( జనరల్ మజ్దూర్ ) , కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీనీ అభినందన జ్ఞాపికను అందజేసి , పూలమాలలతో , శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ షేక్ గౌస్ 31 ఏళ్ల క్రితం సంస్థలో నియామకమై రక్షణ , క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని , అదేవిధంగా యూనియన్ లో బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తున్నారని , యూనియన్ కి వారి సేవలు మరియు సహాయ సహకారాలు అందించారని వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణతో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన షేక్ గౌస్ అధికారుల , సూపర్వైజర్ల , తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ , సీనియర్ నాయకులు సకినాల సమ్మయ్య ,ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ చిలుక రాజయ్య ( ఫిట్ సెక్రటరీ , పి.వి.కే మైన్ ) , రామారావు ( జే.వి.ఆర్ ఓసి , ఫిట్ సెక్రటరీ ) , బాలాజీ ( కిష్టారం ఓసి , ఫిట్ సెక్రటరీ ) , పోగుల నాగేశ్వరరావు ( జె.వి.ఆర్ - సి.హెచ్.పి , ఫిట్ సెక్రటరీ ) , జే.వి.ఆర్ ఓసి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటేశ్వర రావు , నాయకులు పొట్టి కిరణ్ , మురళి , మున్వర్ ఖాన్ , దావూద్ , కుమార్ , రషీద్ , చేరుకు రాజు ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల లో చిన్నారుల పై ప్రత్యేక దృష్టి

## -సర్వే విధుల పట్ల నిర్లక్ష్యం సహించేది లేదు

## -ఎంపీడీఓ.యం.యర్రయ్య




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల పై ప్రత్యేక దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండలం లోని కోరట్లగూడెం లో అంగన్వాడీ కేంద్రం ను బుధవారం సందర్శించారు. చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. చిన్నారులతో ముచ్చటించారు. వివిధ అంశాలతో చిన్నారుల ను వివరాలు అడిగారు. అనంతరం రాజేశ్వరపురం, కోరట్లగూడెం,అమ్మగూడెం తదితర గ్రామాలలో సర్వే ను పరిశీలించారు. గ్రామాలలో ఇంటికి వేస్తున్న స్టిక్కర్ గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పట్ల నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని - హెచ్చరించారు.మండలం లోని సర్వే జిల్లాలో ఆదర్శంగా ఉండేలా ఎన్యుమరేటర్ లు చితశుద్ధితో చేయాలని సూచించారు. కోరట్లగూడెంలో వివిధ సమస్యలపై ఎంపీడీవోకు కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శి బి.రవి,అంగన్వాడి టీచర్ బచ్చలకూరి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎన్నికల హామీలను అమలు చేయాలి

## -టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సురేష్







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం మహాసభ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన ఫెన్షన్ విధానం ను కొనసాగించాలని,విద్యా కమీషన్ ద్వారా విద్యా రంగంలో మార్పులు తీసుకరావాలని అన్నారు. ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన కమిటి ని ఎన్నుకున్నారు. యం.శ్రీనివాసరావు(అధ్యక్షుడు), టి.గురవయ్య (ప్రధాన కార్యదర్శి). ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,కె.పద్మకోశాధికారి జ్యోతి,కార్యదర్శులు అరుణ,కోటేశ్వరరావు, నాసరయ్య,వెంకటరమణ. నాగార్జున,ఆడిటర్ గా రాంబాబు,నవాబ్ సాహెబ్, జిల్లా ప్రతినిధులుగా మంగేశ్వరి ప్రతిమ అరుణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రంజాన్, అరవింద్ కుమార్, రాంబాబు అనంతరం పలువురు తీర్మానాలను ఆమోదించారు.

# సైబర్ మోసలను అరికట్టాలి

### – సైబర్ నేరాలపై పోలీసు శాఖ అవగాహన సదస్సు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రజలకు నేరాల పట్ల వీఎం బంజర్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెనుబల్లి మండలం పోలీస్ స్టేషన్ వద్ద సీఐ ముత్తు లింగం ఆదేశాలతోఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ తో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు మెసేజ్ ద్వారా ఆశ చూపించి మోసాలకు పాల్పడతారని తెలిపారు. అటువంటి మెసేజ్ లకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకుల పేరుతో అకౌంట్ల వివరాలు ఓటిపిలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో తెలియపరచకూడదని తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల మోసాలకు అనేక మంది బలై పోతున్నారని ఎట్టి పరిస్థితిలో బ్యాంకు వివరాలను ఇతరులకు తెలియపరచవద్దని తెలిపారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ మెసేజ్లు పట్ల అప్రమత్తంమై పోలీసులకు తెలియపరిచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్స్ రాజమౌళి,బి. పుల్లయ్య, సురేష్, వి. వెంకటేశ్వరావు పాల్గొన్నారు.

# నేడు బోనకల్‌లో ఉప ముఖ్యమంత్రి 'భట్టి' పర్యటన




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క గురువారం బోనకల్ లో పర్యటించనున్నట్లు టీపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గురువారం మండల కేంద్రమైన బోనకల్ గ్రామం లోని పంచాయతీ కార్యాలయం వద్ద నుండి రాయన్నపేట వరకు 9 కిలోమీటర్ల మేర రూ.15 కోట్ల లతో నూతనంగా చేపట్టనున్న ఆర్ అండ్ బి రోడ్ విస్తరణ పనుల నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం మల్లు భట్టి విక్రమార్క పాటుపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటినుండి మధిర నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మల్లు భట్టి విక్రమార్క పర్యటనను మండలంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీకార్యకర్తలు సానుభూతి పరులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేసిన ఎంపీడీవో

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ప్రభుత్వం అందించిన చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో సురేంద్ర చేతుల మీదుగా మత్స్యకారులకు బుధవారం అందించారు. ప్రభుత్వం అందించిన 100% రాయితీ తో 7 సహకార సంఘంల పరిధిలోని గ్రామ పంచాయతీలలో గల 24 చెరువులకు 4,05,152 చేప పిల్లల్ని ఇచ్చినట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంధం శ్రీలక్ష్మి , జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, సిబ్బంది రాజేష్ గ్రీష్మ, వెంకటరమణ పాల్గొన్నారు .

# తేజ ఒకేషనల్ , పారామెడికల్ కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే సంబరాలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక తేజ ఒకేషనల్ మరియు పారామెడికల్ కళాశాలలో ఘనంగా ఫ్రెస్స్ ర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ కూసంపుడి మధుసూదనరావు హాజరయ్యారు తేజ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కూసంపుడి మధుసూదనరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో త్వరగా స్థిరపడాలంటే వృత్తి విద్య కోర్సులను ఎన్నుకోవాలన్నారు అలాగే వృత్తివిద్యా కోర్సుల ప్రాధాన్యతను తెలియజేశారు .విద్యార్థులు నీతిగా యదార్థంగా నిబద్ధతతో ఉండాలన్నారు నేటి సమాజంలో యవనస్తులు మాదకద్రవ్యాలకు అనగా మద్యం గంజాయి సిగరెట్ లాంటి వాటికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుం టున్నారు అన్నారు అలాంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు శ్రీకృష్ణుడు తమ వంశం నాశనం అవుతుందని తెలిసి కూడా పాండవుల పక్షాన నిలిచి ధర్మాన్ని కాపాడాడు అలాగే మనం కూడా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ధర్మాన్ని కాపాడాలి అన్నారు అలాగే మంచి మార్కులు సంపాదించిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రవ ంలో వొకేషనల్ డైరీ కోర్సు చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన పూర్వ విద్యార్థులు కటకం శ్రీ హరిబాబు ఎం మౌనిక జి జోసెఫ్ తంబి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగం పొందిన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఒకేషనల్ కోర్సులు చదవటం వల్లే మేము ఉద్యోగం సంపాదించాం అని తెలియజేశారు .మీరందరూ ఈ కోర్సుల్లో ఉద్యోగాన్ని మావలే పొందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో కళాశాల చైర్మన్ జి వీరారెడ్డి డైరెక్టర్లు జి శ్రీనివాసరావు శ్రీ వాణి కళాశాల ప్రిన్సిపాల్ పి ప్రవీణ్ రెడ్డి ఎం శ్రీధర్ గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ సుబ్బారావు తేజ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం విద్యార్థులు తమ సాంస్కృతిక కార్యక్రమాల చేత అలరించారు.

# అమరవీరుల ఆశయ సాదనలో ప్రతిఘటనోద్యమాలను బలోపేతం చేద్దాం

### సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలు జరపండి పిలుపులో భాగంగా తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మరణించిన మామిడాల శివయ్య,చిర్ర చంద్రయ్య స్థూపం పై జెండా గ్రామ కార్యదర్శి గుండమల్ల రామారావు ఎగరవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అధ్యక్షతన ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం నాటి నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 1949 లో అసువులు బాసిన మామిడాల శివయ్య చిర్ర చంద్రయ్య కు జోహార్లు అర్పిస్తూ సమాజ స్థాపనే ధ్యేయంగా 1969 నుండి నేటి వరకు రాజ్య హింస బూటకపోయిన ఎన్కౌంటర్లు భూస్వాముల గుండాల చేతిలోఅనేక వందల మంది విప్లవకారులు వీర వీరవనితలు తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించినారని వారి త్యాగాలతో దున్నేవానికి భూమి కావాలనే లక్ష్యంతో 10 లక్షల ఎకరాల పోడు భూములను నరికించి వాటికి పట్టా హక్కును సాధించి పేద ప్రజలకు పంచడం జరిగిందని వారు అన్నారు. నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస ్తున్నాయని దేశ సంపదను భూములను పరిశ్రమలను 89 రకాల ఖనిజ సంపదను ఆధాని,అంబానీలకు తాకట్టు పెట్టినారని ఈ చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ముక్తకంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండలకార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, పోలేపొంగ నాగయ్య, పేరం వెంకటేశ్వర్లు, బ్రహ్మాచారి, పేరాల శ్రీకాంత్, పోటు పెంటయ్య, నాగేశ్వరావు,బాబు, గుండుమల్ల రామారావు ,కృష్ణ , మాల్సూరు ,పవన్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ భృతినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

### -రైల్వేలో రిటైర్ అయిన వారికి మరల పోస్టులు ఇవ్వడాని బీజేపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

### -డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ డిమాండ్.

### -డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది.

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయిన వారికి మరల పోస్టులు ఇచ్చే నిర్ణయాన్ని బీజేపీ, రైల్వే బోర్డు ఉపసంహరించుకోవాలనీడి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ డిమాండ్ చేశారు.స్థానిక సుందరయ్య భవన్ లో డి.వై.యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల. ప్రభాకర్ అధ్యక్షతన డి.వై.యఫ్.ఐ ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఎన్నికల హామీలో ఇచ్చిన హామీలను అమలకు నోచుకోవడం లేదని,ప్రధానంగా యువతకు నిరుద్యోగ భృతినీ ఇస్తామని హామీ ఇచ్చి దాని గురించి ఆలోచించడం లేదని వారు ఆరోపించారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతినీ అమలు చేయాలనీ, అదే విధంగా రైల్వే రిక్రూట్ మెంట్ లో రిటైర్ అయినా వారికి మరల తిరిగి ఇవ్వాలని బీజేపీ ప్రభుత్వం రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోవడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఆ నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు ఎన్నకు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నిరుద్యోగ యువత సమస్యలపై ఉద్యమాలకు శ్రీకారం చుడతామనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం అవుతునామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డి.వై.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి షేక్.బసీరుద్దీన్, యంగ్ ఉమెన్ రాష్ట్ర కన్వీనర్ పఠాన్.రోష్ని ఖాన్,జిల్లా ఆఫీస్ బేరర్స్ చింతల.రమేష్,శీలం.వీరబాబు,సత్తెనపల్లి.నరేష్, భూక్యా.ఉపేందర్ నాయక్,గుమ్మ.ముత్తరావు,కూరపాటి.శ్రీను,దిండు. మంగపతి, బొడ్డు. మధు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కులు కాపాడుకోవడం కోసం పోరాడాలి....

## -రామావత్ శ్రీరాం నాయక్ ...






ఖమ్మం (సూర్య బ్యూరో):
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులకు ప్రమాదం పొంచి ఉన్నదని గిరిజన సంఘం కార్యకర్తలు హక్కులు కాపాడుకోవడం కోసం చురుకైన పాత్ర పోషించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ కోరారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు ఖమ్మం మంచి కంటి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మంది కార్యకర్తలకు, గిరిజన తెగలు, సాంస్కృతి, సాంప్రదాయాలు, దేశంలో గిరిజన పోరాటాలు, అను అంశంపై ఆయన బోధించారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా దేశంలో, రాష్ట్రంలో అనేక ఫలితాలు సాధిం చామని, భవిష్యత్తులో రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని కాపాడుకుంటూ, ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉ ద్యమాలకు గిరిజన సంఘం కృషి చేస్తుందని తెలిపారు. శిక్షణ తరగతులకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మానాయక్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించి సంఘం- నిర్మాణం అంశాన్ని బోధించారు. సంఘం కర్తవ్యాలను రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాంకుడోత్ వీరన్న నాయక్, భూక్యా హరినాయక్ బాణోత్ వెంకన్న నాయక్, బాణోతు బాలాజీ, మూడు గన్యా, లిబాణోత్ బన్సీలాల్, బాదావత్ శ్రీనివాస్, భూక్యా కృష్ణానాయక్, భూక్యా నాగేశ్వం ర్రావు, భూక్యా విజయ, అజ్మీర శోభన్ నాయక్, బాణోత్ హరిచంద్, తేజావత్ సీతారాములు, డుంగ్రోత్ శంకర్, బోడ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# అలైన్ మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించొద్దు

## -కరెంటు , నీరు , రోడ్డు వంటి మౌలిక సదుపాయాలు కల్పించండి

రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 ప్లాట్ బాధితులు





రఘునాథపాలెం సర్వే నెంబర్ 218 లో 725 మంది నిరుపేదలకు ఆనాటి ప్రభుత్వం కేటాయించిన ప్లాట్లను సర్వేచేయడాని రెవిన్యూ వారు , నేషనల్ హై వే వారు వచ్చి సర్వే చేయడం జరిగింది . చాలా ప్లాట్స్ ఈ సర్వే లో పోతున్నాయి . కొన్ని ప్లాట్స్ గుంటలో ఉన్నాయి . మరికొన్ని ప్లాట్స్ కొంచం , కొంచం గా రోడ్ కి పోతున్నాయి . ఒకప్పుడు ప్లాట్స్ లేవు అని అన్న ఎమ్మార్వో శనివారం నుండి హుటా హుటిగా వచ్చి 60 మందికి సర్వే ని చేశారు . ఆ తర్వాత సోమవారం రోజు 150 ప్లాట్స్ కి సర్వే చేసి రోడ్ కింద పోతున్నాయని తేల్చి చెప్పారు . మంగళవారం వస్తాము అని చెప్పి మంగళవారం రాకుండా ఆ మరుసటి రోజు బుధవారం వచ్చి కొంచం , కొంచం పోతున్న వాళ్ళ ప్లాట్లను సర్వే చేయడానికి రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి ఆర్ ఐ సత్యనారాయణ , సర్వేయర్ నుండి శివ టీం , నేషనల్ హైవే నుండి వెంకట్ టీం వచ్చి సర్వే చేసారు . కానీ ఇక్కడ బాధితులు లభో దిబో అని మొత్తుకుంటున్నారు . కారణం ప్లాట్స్ పోతున్న వాళ్ళకి భరోసా ఏంటి ? పోనీ వాళ్ళకి భరోసా ఏంటి ? కొంచం , కొంచం గా పోతున్న వారు వారు మిగిలింది ఏం చేసుకోవాలని కన్నీరుమున్నీరు అవుతున్నారు . అసలు మా పేదవాళ్ళకు ఇచ్చిన స్థలాలే మీ రోడ్ కి కావాలా అని వాపోతున్నారు . అసలు ప్లాట్స్ నుండి రోడ్ పోకూడదు అని అంటున్నారు . ఈ రోడ్ పోతుందని మాకు ఎట్టి సమాచారం ముందుగా ఇవ్వలేదు అని అన్నారు . ఉన్న పట్టా దారులు కనీస అవసరాలైన మంచినీరు , కరెంట్ , రోడ్ సదుపాయాలు కల్పిస్తే మరియు ఆర్థిసహాయం కల్పిస్తే ఇక్కడే ఉంటాము అని అంటున్నారు . ప్రభుత్వాలు , ప్రభుత్వ అధికారులు మా గోడు విని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు . అలైన్ మెంట్ పేరుతో మా ప్లాట్లు తొలగించొద్దు అని ఆందోళన వ్యక్తం చేశారు . తమకు కేటాయించిన ప్లాట్లను కోల్పోవాల్సి వస్తోందని , అట్టి అలైన్ మెంట్ ను తక్షణమే నిలుపుదల చేయాలని ...లేని ఎడల చావే మాకు శరణ్యమని గోడు వెళ్లబుచ్చారు . అలైన్ మెంట్ లో ఎన్ని ప్లాట్లు కోల్పోతున్నామనే స్పష్టతను అధికారులు ఇవ్వకపోవడంపై చాలా బాధాకరమని . జాతీయ రహదారుల అధికారులు మాకు సమాధానం చెప్పకుండా , మా ప్లాట్లను తొలగిస్తే సహించేది లేదని ఆవేదన వ్యక్తం చేశారు . అసలు ఇక్కడ తమకు ప్లాట్లు లేవని చెప్పిన అధికారులు సర్వే కి ఎలా వచ్చారని ప్రశ్నించారు . ఈ కార్యక్రమం లో కుక్కల కృష్ణ , కోనేటి నారాయణ , చెరుకుపల్లి రామయ్య , మోదుగు రాజ్యం , రచ్చ నాగరాజు , నాగులు మీరా , హరి కృష్ణ , కారుమంచి ప్రసాద్ , ముత్తేష్ , జలా శ్రీను , ఇమామ్ సాహెబ్ , వంగ సతీష్ , కుక్కల ఉదయ్ కుమార్ , దశరద్ రామ్ , విజయకుమారి , రమాదేవి , సుబ్రహ్మణ్యం , పాషా , శ్రీదేవి , చముండే శ్వరి , రమణ , గోపమ్మ , లక్ష్మి , మెహరున్నిసా బేగం , జుబేదా , తైసేన్ , స్వరూప , తేజు , కళ్యాణి , విద్య పాల్గొన్నారు .

# టీ కేఫ్ ని ప్రారంభించిన దయాకర్ రెడ్డి




ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్ నందు రాయపాటి నాగరాజు, బంధం రాంబాబు ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన నైని టీ కేఫ్ ని ప్రారం భించిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంపు ఆఫీస్ ఇంచార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆయనతో జిల్లా నాయకులు అజ్మీర అశోక్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, ఎటుకూరి సుధాకర్, కందుకూరి వెంకట నారాయణ, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్,గురు నారాయణ, అంజయ్య, భూక్యా సురేష్ నాయక్, బానోత్ సాయి, గుగులోత్ శ్యామ్ లు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు పరిశీలించిన దయాకర్ రెడ్డి

ఖమ్మం (సూర్య బ్యూరో):
మద్దులపల్లి మార్కెట్ , నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. పనుల్లో జాప్యం లేకుండా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్:-
డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కలిసి లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 3,50000 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధి పొందిన వారు ఖమ్మం పాటి నాగ శివ గణేష్, బత్తుల వంశీ మోహనరావు, కూరపాటి కృష్ణవేణి,మంగళంపూడి జయప్రకాష్,పాముల మల్లేశ్వరి,పసుపులేటి రామ్మూర్తి,నంద్రు.రత్నం, కూరపాటి జయరావు చెక్కులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, కంచర్ల వెంకట నరసయ్య, మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎస్.కె ఇస్మాంయల్,షేక్ జానీ భాష దేవరకొండ శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, పసుపులేటి వెంకటనారాయణ,, గుర్రాల పుల్లారెడ్డి,సామనూరి కృష్ణార్జున రాజు,దేవరకొండ వెంకటరత్నం యన్నం పిచ్చిరెడ్డి,పిల్లి బోసు,షేక్ బాజీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్ 9వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారతీయ జనతా పార్టీలోకి చేరికలు





ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం కార్పొరేషన్ 9వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బిజెపి అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో షేక్ హుస్సేన్, షేక్ జమీల్ అహ్మద్, చందాల నరేందర్ లను, బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు వారినీ బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ఈ దేశానికి చేస్తున్న సేవలు, పేద ప్రజలకోసం ప్రవేశపెడుతున్న పథకాలు, అలాగే భారత దేశాన్ని ప్రపంచంలో సుపర్ పవర్ దేశంగా తీర్చి దిద్దే టటువంటి సాహసోపేత నిర్ణయాలకు ఆకర్షితులై పార్టీ లో చేరామని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద రావు మాట్లాడుతూ గత రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అభివృద్ధి పథంలో నడపకుండా రాష్ట్ర దేశ ఆదాయాన్ని దోచుకున్నారని కాబట్టే దేశం 100 సంవత్సరాల అభివృద్ధి వెనుకబడిందని, ప్రియతమ నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత ఈ దేశంలోని పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెడుతున్నారని, ఎ ప్పుడు బ్యాంకు మెట్లు ఎక్కని ప్రజలు కూడా ఈరోజు బ్యాంకులో ఖాతా ఓపెన్ చేసి లావాదేవీలు నిర్వహిస్తున్నారు అని అది మోడీ గారి ఆలోచనకు వారి ముందు చూపుకు చాలా గర్వంగా ఉన్నదని, అలాగే ఆడపిల్లల అభివృద్ధి కొరకు సుకన్య సమృద్ధి యోజన, వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఈరోజు ప్రపంచం లోనే భారతదేశం సూపర్ పవర్ కంట్రీగా ముందుకు దూసుకెళుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు బిఆర్ఎస్ నుండి బీజేపీలో చేరిన నాయకులు నరేంద్ర మోడీ గారి ఆశయాలకు అదే విధంగా పార్టీ సిద్ధాంతాలు కట్టుబడి పని చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని 9వ డివిజన్లో పార్టీ ని మరింత ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు అంజయ్య, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి నీలిమ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.